తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
ప్రజాజ్యోతి తెలంగాణ | గురువారం 19 డిసెంబర్ 2024 | పేజీలు-14

## దమ్ముంటే ఫార్ములా ఈ-రేస్‌పై సభలో చర్చ పెట్టండి

- రేవంత్ రెడ్డికి కేటీఆర్ లేఖ
- ఫార్ములా ఈ-రేస్ వ్యవహారంపై అసెంబ్లీలో చర్చ జరపాలన్న సీఎం
- తెలంగాణకు మంచి జరగాలనే ఈ-రేసింగ్ నిర్వహించినట్లు వెల్లడి
- రాజకీయ కక్ష సాధింపు చర్యల్లో భాగంగా అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం

# సంక్రాంతి నుంచి మరో రెండు హామీలు

- చిన్నా, పెద్దా తేడా లేకుండా అందరూ ఆనందమయ క్షణాల్లో ఉంటారు
- అటువంటి సంక్రాంతి సంబరాలకు తెలంగాణ సర్కార్ సరికొత్త పథకాలతో సందడి చేయనుంది
- పేదల కుటుంబాల్లో కూడా ఆ సంబరాన్ని తెచ్చేందుకు పెద్ద ప్లాన్
- భూమి లేని పేదలకు ఆర్థిక చేయూత
- సంక్రాంతి పండుగ తర్వాత సుమారు 30 లక్షలకు పైగానే రేషన్ కార్డులను ప్రభుత్వం అందించనుంది



హైదరాబాద్

సంక్రాంతి వస్తోంది. సంబరాలు తెస్తోంది. ఎటు చూసినా గ్రామాలు సందడి సందడిగా కనిపిస్తాయి. చిన్నా, పెద్దా తేడా లేకుండా అందరూ ఆనందమయ క్షణాల్లో ఉంటారు. అటువంటి సంక్రాంతి సంబరాలకు తెలంగాణ సర్కార్ సరికొత్త పథకాలతో సందడి చేయనుంది. సంక్రాంతి అంటేనే సందడి.. సంబరం.. అందుకే సీఎం రేవంత్ రెడ్డి, పేదల కుటుంబాల్లో కూడా ఆ సంబరాన్ని తెచ్చేందుకు పెద్ద ప్లాన్ వేశారు.తెలంగాణ సర్కార్ ఏడాది పాలనలో ఏం చేసిందంటే.. చాలానే చేసిందంటున్నారు ప్రజలు. అందుకు ఉదాహరణే మొన్న జరిగిన ప్రజా విజయోత్సవాలు. ఏడాది కాలంలో మహిళలకు ఫ్రీ బస్, సుమారు 55 వేల ఉద్యోగాలు, రుణమాఫీ, గృహ జ్యోతి, రూ. 500 లకే గ్యాస్ సిలిండర్, గురుకులం విద్యార్థులకు మెనూ మార్పు, మూసీ - మిగతా3లో

## వరి నారు దశలో సస్యరక్షణ చర్యలు తప్పనిసరి



2

## దివ్యాంగులకు ప్రత్యేక ఆరోగ్య శిబిరం ఏర్పాటు



మోడీ ప్రభుత్వంలో

# మైనార్టీల హక్కులకు భరోసా లేని పరిస్థితి

## పోరాటాలతోనే మైనారిటీలకు హక్కులు

## షేక్ రబ్బానీ ఎంఐఎం పార్టీ



జహీరాబాద్, డిసెంబర్ 18( ప్రజా జ్యోతి న్యూస్ )

మైనారిటీ హక్కుల దినోత్సవన్ని పురస్కరించుకొని ఎంఐఎం పార్టీ ఝరా సంగం మండల అధ్యక్షులు షేక్ రబ్బానీ మాట్లాడుతు భారతదేశంలో పోరాటాల తోనే మైనార్టీ హక్కులను సాధించవచ్చు అని రాష్ట్ర అధ్యక్షుడు బారిస్టర్ అసదుద్దీన్ ఓవైసీ చెప్పేవారని అన్నారు. నాగరికత ఎంత అభివృద్ధి చెందినా, ఇంకా చాలా దేశాల్లో మానవ హక్కులకు, ముఖ్యంగా మైనారిటీల హక్కులకు పూర్తి భరోసా లేని పరిస్థితి ఉంది. భారత్ లాంటి దేశాల్లో సైతం మానవ హక్కుల హననం కొనసాగుతోంది. కేంద్రంలో నరేంద్ర మోదీ అధికార పగ్గాలు చేపట్టాక ఈ ధోరణి మరింతగా పెరిగి పోయింది. అతిపెద్ద ప్రజాస్వామిక దేశమని చెప్పుకొంటున్న భారత్‌లో కొనసాగుతున్న మానవ హక్కుల హననంపై ఐక్యరాజ్య సమితి వంటి అంతర్జాతీయ సంస్థలు అక్షింతలు వేసినా పాలకుల్లో చలనం లేక పోవడం విడ్డూరం. ఏ దేశ స్వాతంత్ర్య, అభివృద్ధి ఫలాలైనా ప్రాథమికంగా అన్ని వర్గాలు, అన్ని సముదాయాల ప్రజలకు నిష్పక్షపాతంగా, న్యాయంగా అందినప్పుడే స్వాతంత్ర్యానికి, అభివృద్ధికి ఒక అర్థ ముంటుంది. భిన్న కులాలు, మతాలు, సముదాయాలకు ఆలవాలమైన మన దేశంలో అన్ని సమాజాల వారికి, ముఖ్యంగా ముస్లిం మైనారిటీలకు హక్కులు, అభివృద్ధి ఫలాలు అందుతున్నాయా - మిగతా2లో

# దమ్ముంటే ఫార్ములా ఈ-రేస్‌పై సభలో చర్చ పెట్టండి

**హైదరాబాద్ :** దమ్ముంటే ఫార్ములా – ఈ రేస్ అంశంపై శాసనసభలో చర్చ పెట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సవాల్ విసిరారు. ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డికి ఎమ్మెల్యే కేటీఆర్ బహిరంగ లేఖ రాశారు. ఫార్ములా–ఈ రేస్ వ్యవహారంలో మీ ప్రభుత్వం కొన్ని నెలలుగా గత బీఆర్ఎస్ ప్రభుత్వం మీద, ముఖ్యంగా నా మీద అనేక నిరాధార అరోపణలు చేస్తున్నది. ఇదే విషయం మీద ఈ వారం మీ ఆధ్వర్యంలో జరిగిన క్యాబినెట్ సమావేశంలో గంటన్నర సేపు చర్చ కూడా జరిగినట్టు వార్తా కథనాలు వచ్చాయి. ఇదే అంశం మీద కేసులు నమోదు చేస్తామని, గవర్నర్ ఆమోదం వచ్చిందని రకరకాల లీకులు ముఖ్యమంత్రి కార్యాలయం నుండి మీడియాకు ఇస్తున్నారు. ఈ అంశం మీద నాలుగు గోడల మధ్య చర్చ కన్నా రాష్ట్ర శాసన సభలో నాలుగు కోట్ల మంది ప్రజల ముందు చర్చ జరగితే నిజానిజాలు ఏమిటో అందరికీ తెలుస్తాయని కేటీఆర్ తన లేఖలో పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రానికి, హైదరాబాద్ నగరానికి మంచి జరగాలనే సదుద్దేశంతో గత ప్రభుత్వం ఫార్ములా–ఈ రేస్ నిర్వాహకులతో ఒక ఒప్పందం చేసుకున్నది. 2023లో విజయవంతంగా రేస్ జరిగి అన్ని వర్గాల మన్ననలు అందుకున్నది. ఈ రేస్ వల్ల రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు సుమారు రూ.700 కోట్ల రూపాయల లబ్ధి చేకూరింది అని నీల్సన్ సంస్థ నివేదిక స్పష్టం చేసింది. 2024లో మరో దఫా రేస్ జరగవలసి ఉండగా మీ ప్రభుత్వం వచ్చిన వెంటనే దాన్ని ఏకపక్షంగా రద్దు చేయడం జరిగింది. అప్పటి నుండి రాజకీయ కక్ష సాధింపు చర్యల్లో భాగంగా ఈ రేస్ గురించి అనేక అవాస్తవాలను మీడియా ద్వారా ప్రచారం చేసి, ఇందులో ఏదో జరిగింది అనే అపోహాలు సృష్టించే ప్రయత్నం మీ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్నది అని కేటీఆర్ మండిపడ్డారు.

రాజకీయ కక్ష సాధింపు చర్యల్లో భాగంగానే రేస్ గురించి అనేక అవాస్తవాలను మీడియా ద్వారా ప్రచారం చేసి... ఏదో జరిగిందనే అపోహాలు సృష్టించే ప్రయత్నం చేస్తోందన్నారు. ఫార్ములా ఈ–రేస్ పూర్తిగా పారదర్శకంగానే జరిగిందని తెలిపారు. ఈ విషయమై రాష్ట్ర ప్రజలకు నిజానిజాలు తెలుసుకునే హక్కు ఉందని, శాసనసభలో చర్చకు పెట్టాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ అంశంపై సభలో చర్చ జరగాలని కోరుతూ తమ పార్టీ ఎమ్మెల్యేలు స్పీకర్‌కు లేఖ కూడా ఇచ్చారని సీఎంకు రాసిన లేఖలో కేటీఆర్ పేర్కొన్నారు.

నిజానికి ఫార్ములా–ఈ రేస్ ఒప్పందం అంతా పారదర్శకంగా జరిగింది. రేస్ నిర్వాహకులకు చెల్లింపులు కూడా పారదర్శకంగానే జరిగాయి అని ఇదివరకే నేను వివరంగా చెప్పడం జరిగింది. అయినా మీ ప్రభుత్వం మాత్రం దుష్ప్రచారం మానడం లేదు. రాష్ట్ర ప్రజలకు నిజాలేమిటో తెలుసుకునే హక్కు ఉన్నది. కనుక మీరు శాసనసభలో ఈ అంశంపై చర్చ పెట్టాలని నేను డిమాండ్ చేస్తున్నాను. అన్ని విషయాలు సవివరంగా రాష్ట్ర ప్రజలకు శాసన సభ వేదికగా చెబుదాం. శాసన సభ సెషన్ జరుగుతున్నది కనుక మీకు అనుకూలమైన రోజే ఈ చర్చను పెట్టండి. మరోసారి చెబుతున్నాను. ఫార్ములా–ఈ అంశంలో ఎలాంటి అవకతవకలు కానీ, అవినీతి కానీ జరగలేదు. రాష్ట్రానికి, హైదరాబాద్ నగరానికి మంచి చేసే ఈ రేస్‌ను కేవలం మీ రాజకీయ కక్ష సాధింపు చర్యలకు బలి చేశారు. దీనిపైన శాసనసభలో సవివరమైన చర్చ జరిగితే నిజానిజాలేమిటో నిగ్గుతేలుతాయని కేటీఆర్ పేర్కొన్నారు.

# సంక్రాంతి నుంచి మరో రెండు హామీలు

-మొదటిపేజీ తరువాయి

ప్రక్షాళన, ఇందిరమ్మ గృహాలు, రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం, సింగరేణి కార్మికులకు బోనస్ ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో పథకాలకు శ్రీకారం చుట్టారు. సంక్రాంతికి తెలంగాణ ప్రజల ఆకాంక్షకు అనుగుణంగా వినూత్న పథకాలను ప్రభుత్వం ప్రవేశపెట్టనుంది. అందులో ప్రధానంగా భూమి లేని పేదలకు ఆర్థిక చేయూత అందించేందుకు సీఎం రేవంత్ సర్కార్, దేశంలో ఎక్కడా లేని విధంగా సరికొత్త పథకానికి శ్రీకారం చుట్టింది. భూమి ఉంటే సాగుతో ఆదాయం అందుతుంది. అదే లేని వారి పరిస్థితి ఎట్లా అంటూ ఆలోచించిన ప్రభుత్వం, వారికి ఏడాదికి రూ. 12 వేలు అందించేందుకు సిద్ధమవుతోంది. డిసెంబర్ 28న ఈ పథకానికి తొలి ఆడగు పడనుంది.అలాగే ఏ పథకం వర్తించాలన్నా రేషన్ కార్డు అవసరం. అర్హత ఉండి రేషన్ కార్డు లేని ఎన్నో కుటుంబాలు ఉన్నాయి. ప్రభుత్వాలు మారినా ఇటువంటి వారికి మాత్రం రేషన్ కార్డు లేదన్నది వాస్తవం. అందుకే సంక్రాంతి పండుగ తర్వాత సుమారు 30 లక్షలకు పైగానే రేషన్ కార్డులను ప్రభుత్వం అందించనుంది. దీనితో ఎన్నో పేద కుటుంబాలకు మేలు జరగనుంది. ఇటీవల నిర్వహించిన కుటుంబ సర్వే ద్వారా, రేషన్ కార్డు లేకుండా ఇబ్బందులకు గురవుతున్న వారి పరిస్థితి ప్రభుత్వం దృష్టికి వచ్చింది. అందుకే ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది.అంతేకాదు సంక్రాంతి అంటేనే పాడిపంటల పండుగని కూడా చెబుతారు. అటువంటి పండుగకు రైతన్నలలో చిరునవ్వులు చిందించేందుకు సీఎం రేవంత్ రెడ్డి, రైతు బంధు పథకాన్ని ప్రవేశపెట్టనున్నారు. ఏడాదిలో రూ. 2 లక్షల వరకు రుణమాఫీ చేసిన ప్రభుత్వం, రైతు బంధు కూడా విడుదల చేయడం రైతన్నలకు అసలు సంక్రాంతి అంటే ఇదే అనే తరహాలో పథకం వరంగా మారనుంది.ఇటీవల సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. మాటలు కాదు పాలన చేతల్లో చూపిస్తామంటూ ప్రకటించారు. గత పాలకులు దోచుకున్నారు.. దాచుకున్నారు. కానీ ఇందిరమ్మ రాజ్యంలో వాటికి చోటు లేదు. ప్రజా సంక్షేమమే మా ధ్యేయమంటూ సీఎం చెప్పారు. సేమ్ టు సేమ్ అలాగే సీఎం రేవంత్ రెడ్డి, ప్రజా పాలనకు కట్టుబడి సంక్రాంతికి వరాల జల్లు కురిపిస్తుండడంపై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# ధరణి స్థానంలో భూభారతి

రాష్ట్రంలోని 33 కలెక్టరేట్లలో ఒక రోజు చర్చ కూడా నిర్వహించాం. 18 రాష్ట్రాల్లో ఆర్ఓఆర్ చట్టాలను పరిశీలించి భూభారతి తీసుకొచ్చాం. ప్రతి గ్రామానికి ఓ రెవెన్యూ అధికారిని నియమిస్తాం. భూ వివాదాలపై అప్పీల్‌కు ట్రైబ్యునల్ ఏర్పాటు చేస్తాం. అనుభవదారుల కాలాన్ని కూడా ఈ కొత్త బిల్లులో పొందుపరిచాం. 33 మాడ్యూల్స్‌తో ఉన్నదాన్ని 6 మాడ్యూల్స్‌తో పునఃప్రక్షాళన చేస్తున్నాం అని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. శాసనసభలో భూభారతి బిల్లును మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రవేశ పెట్టారు. రాష్ట్రంలో ఉన్న భూ సమస్యల పరిష్కృతం కోసం ఈ బిల్లును తీసుకువచ్చామని తెలిపారు. బిల్లును ప్రవేశపెడుతూ, ఈరోజు చరిత్రాత్మక, రాష్ట్ర ప్రగతికి బాటలు వేసే రోజన్నారు. భూమి పేదరికాన్ని దూరం చేసి ఆత్మగౌరవంతో జీవించేలా చేస్తుందని, గ్రామాల్లో భూమి ప్రధాన జీవనాధారం అని మంత్రి పేర్కొన్నారు. కష్టజీవులను కంటికి రెప్పలా చూసుకునే బాధ్యత ప్రభుత్వాలదని వివరించారు. 1971లో తెచ్చిన ఆర్‌వోఆర్ చట్టం 49 ఏళ్లపాటు మనుగడలో ఉందని చెప్పారు. కాంగ్రెస్ అంటేనే ప్రజలకు భద్రత, భరోసా అని అన్నారు. ఇందిరమ్మను ఇప్పటికీ ప్రజలు గుండెల్లో పెట్టుకుని చూస్తున్నారని తెలిపారు. గతంలో తెచ్చిన ధరణి పోర్టల్‌తో కొత్త సమస్యలు తలెత్తాయని ఆరోపించారు.

"కొత్త చట్టంలో భూదార్ అంశాన్ని చేర్చాం. ప్రతి రైతుకు భూదార్ కోడ్ అంశంపై కొత్త చట్టంలో ఉంది. గతంలో ప్రతి గ్రామంలో జమాబందీ జరిగేది. గతంలో 23 వేల మంది వీఆర్‌వోలు ఉండేవారు. ఒక్క కలం పోటుతో వీఆర్‌వో వ్యవస్థను రూపుమాపారు. గత ప్రభుత్వ హయాంలో రెవెన్యూ వ్యవస్థను కుప్పకూల్చారు. ఏటా జమాబందీ చేపట్టే అంశాన్ని కొత్త చట్టంలో పొందుపరిచాం. ల్యాండ్ ట్రైబ్యునల్ పునర్నిర్మాణంపై కొత్త చట్టంలో ఉంది. సీసీఎల్ఏ ద్వారా ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణపై చట్టంలో ఉంది." – పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రెవెన్యూ శాఖ మంత్రి

**నాడు అన్న మాటలను నిజం చేస్తూ**

రాష్ట్ర ప్రజలకు ధరణి పోర్టల్‌ను బంగాళాఖాతంలో వేస్తామని హామీ ఇచ్చామని అనుకున్నట్లుగానే చేస్తున్నామని మంత్రి పొంగులేటి అన్నారు. ముసాయిదా బిల్లును 40రోజులు వెబ్‌సైట్‌లో ఉంచామని తెలిపారు. ఎమ్మెల్యేలు, మేధావులు ఇచ్చిన అంశాలను డ్రాఫ్ట్‌లో పెట్టామన్నా ఆయన 33 కలెక్టరేట్లలో ఒకరోజు చర్చ కూడా పెట్టారాని వివరించారు. 18 రాష్ట్రాల్లో ఆర్ఓఆర్ చట్టాలు పరిశీలించి భూభారతి తీసుకువచ్చినట్లు పేర్కొన్నారు. గతంలో అర్ధరాత్రి ధరణి పోర్టల్‌ను తీసుకువచ్చారని ఆ పోర్టల్ కారణంగా 4 నెలలు రిజిస్ట్రేషన్లు జరగలేదని గుర్తుచేశారు. బేషజాలకు పోయి ధరణిని మార్చడం లేదని స్పష్టం చేశారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ధరణి పోర్టల్ రద్దు చేస్తున్నామని దాన్ని బంగాళాఖాతంలో వేస్తామంటే ప్రజలు కాంగ్రెస్‌ను ఆశీర్వదించారని చెప్పారు.

**భూ భారతిలో ఆరు మాడ్యూల్స్**

గతంలో ధరణిలో 33 మాడ్యూల్స్ ఉండేవి. భూభారతిని ఆరు మాడ్యూల్స్‌తో ప్రక్షాళన చేస్తున్నాం. ధరణి పోర్టల్‌లో ఆస్తుల వివరాలు

# మోడీ ప్రభుత్వంలో మైనార్టీల హక్కులకు భరోసా లేని పరిస్థితి

-మొదటిపేజీ తరువాయి

అంటే, సమాధానం కోసం నీళ్ళు నమలాల్సిందే. దేశ జనాభాలో సుమారు 30 కోట్ల వరకూ ముస్లిం జనాభా ఉంది. వీరిలో 60 శాతం మంది నేటికీ దారిద్ర్యరేఖ దిగువన దుర్భరమైన జీవనం గడుపుతున్నారు. దీనికి ప్రధాన కారణం విద్యా లేమి. 2001 లో ముస్లింలలో నిరక్షరాస్యత 42.5 శాతం ఉంటే అది ఇప్పుడు 42.7 శాతం ఉంది. అంటే రెండు దశాబ్దాల తరువాత కేవలం 0.2శాతం మాత్రమే పెరుగుదల నమోదైంది. వివిధ పథకాలు, కార్యక్రమాల కింద ముస్లిం లలో అక్షరాస్యతను పెంచడానికి ప్రభుత్వం వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తోందని చెప్పు కుంటున్నా ఇలాంటి దయనీయ స్థితికి కారణాలేమిటన్న ప్రశ్నకు సరియైన సమాధానం లేదు. దీన్ని బట్టి మైనారిటీల విద్యాభివృద్ధికి ప్రభుత్వాలు ఎంత గొప్పగా కృషి చేస్తున్నాయో అర్థం చేసుకోవచ్చు. పాఠశాలకు వెళ్ళి మధ్యలో బడి మానేస్తున్న పిల్లల జాబితాలో కూడా ముస్లింల పిల్లలే అధికంగా ఉంటున్నారు. వారు తమ పిల్లలను చదివించుకోలేక పోవడానికి ఆర్థిక వెనుకబాటు మరో కారణం. ఏదో ఒక రకంగా అష్టకష్టాలు పడి ఉన్నత చదువులు చదివినా ఉద్యోగాలు దొరకడం అంత సులభం కాదు. ప్రభుత్వ రంగంలోనే కాదు, ప్రైవేట్ రంగంలో కూడా వారికి ఉద్యోగాలు లభించవు. కొన్ని విభాగాలు అనధికారి కంగా ముస్లింలకు ఉద్యోగాలు ఇవ్వరాదన్న విధానాన్ని పాటిస్తున్నట్లు తెలుస్తోంది. ఐఏఎస్లో మూడు శాతం, ఐఎఫ్ఎస్లో 1.8 శాతం, ఐపిఎస్లో నాలుగు శాతం, రైల్వేలలో 4.5 శాతం, పోలీస్ శాఖలో ఆరు శాతం, ఆరోగ్య శాఖలో నాలుగు శాతం, రవాణా శాఖలో 6.5 శాతం, న్యాయ శాఖలో 7.8 శాతం మాత్రమే ముస్లింలకు ప్రాతినిధ్యం ఉంది. ఇక రాజకీయ ప్రాతినిధ్యానికొస్తే 245 మంది రాజ్యసభ సభ్యులకు 24 మంది, 545 మంది లోక్సభ సభ్యులకు కేవలం 27మంది మాత్రమే ముస్లిం మైనారిటీలున్నారు. దేశం మొత్తం మీద 4 వేల పైచిలుకు శాసనసభ్యులుంటే, కనీసం 4 వందల మంది కూడా ముస్లిం శాసన సభ్యులులేరు.సుమారు పదిహేను రాష్ట్రాల శాసనసభల్లో కూడా ముస్లింల ప్రాతినిధ్యం లేదు.ఇప్పటికైనా పాలకవర్గాలు కళ్ళు తెరిచి ముస్లింలకు న్యాయవంతమైన, రాజ్యాంగ బద్ధమైన వారి హక్కును వారికి అందించ డానికి ప్రయత్నించాలి. సచార్ నివేదికను అమలుపరిస్తే గొప్ప మేలు చేసిన వారవు తారు. ముస్లింలు కూడా, ఎవరో ఏదో చేస్తారని ఎదురుచూడకుండా, తమకు కావలసింది, తమకు దక్కాల్సింది సాధించు కునే దిశగా సామాజిక చైతన్యంతో, నిర్దిష్ట మైన ప్రణాళికతో ముందుకు కదలాలి. ప్రజాప్రాతినిధ్య చట్టాల్లో తమ వాటా కోసం కార్యాచరణ రూపొందించుకోవాలి. రాజ్యాంగం ప్రసాదించిన ప్రాథమిక, మౌలిక హక్కుల సాధనకు, జనాభా ప్రాతిప్రదికన సామాజిక, రాజకీయ, ఆర్థిక, ప్రైవేట్, పబ్లిక్ జీవన రంగాలన్నిటిలో అందరితో పాటు ముస్లింల ప్రాతినిధ్యానికి ప్రభుత్వాలు అవకాశాలు కల్పించాలి. మైనారిటీ అత్యాచార నిరోధక చట్టం తీసుకురావాలి. ముస్లింల వ్యక్తిగత చట్టాల పరిరక్షణకు హామీ ఉండాలి. వక్ఫ్ ఆస్తులను రక్షించాలి. ఉద్యోగ ఉపాధి రంగాలతోపాటు, జనాభా ప్రాతిపదికన రాజకీయ రిజర్వేషన్లు అమలు చేయాలి. హక్కులు సాధించుకోడానికి దేశంలోని విశాల హృదయులు, లౌకిక వాదులు, ప్రజాస్వామ్య ప్రేమికులు, హక్కుల నేతలు, బహుజనులతో కలిసి ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకురావాలి. అసదుద్దీన్ ఓవైసీ పోరాటంలో మన మందరం పాలిబాగస్థు లుగా కేవలం మైనార్టీల హక్కులు కాకుండా సమాజంలో ఎవరైతే హక్కుల ఉల్లాంగానకు గురైన బాధితులందరు ఏకంగా పోరాడితేనే హక్కులు మన హక్కులకు రక్షణ ఉంటుం దని షేక్ రబ్బాని పిలుపునిచ్చారు.

# అసెంబ్లీ బయట డ్రంకెన్ డ్రైవ్ టెస్టులు పెట్టాలి.. హరీశ్‌రావు సంచలన వ్యాఖ్యలు

**హైదరాబాద్ :** గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై తీవ్ర ఆరోపణలు చేసిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. అసెంబ్లీలోకి వచ్చే సభ్యులకు డ్రంకెన్ డ్రైవ్ టెస్టులు నిర్వహించాలని హరీశ్‌రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. మామ చాటు అల్లుడిగా రూ. పదివేల కోట్లు దోచుకున్న దొంగ హరీష్ రావు అని.. ఆ అవినీతిని మేము నిరూపిస్తామని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు.

## కోహెడలో ఉచిత మెగా వైద్య శిబిరం



కోహెడ డిసెంబర్.18(ప్రజా జ్యోతి)

కోహెడ మండలంలో, లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సురభి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ (మిట్టపల్లి)సహకారంతో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించబడుతుంది. ఈ శిబిరం ఈ నెల డిసెంబర్ 24వ తేదీ, మంగళవారం,ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు కోహెడ వ్యవసాయ మార్కెట్ భవనంలో జరగనుంది. ఈ వైద్య శిబిరంలో అనుభవం కలిగిన 15 మంది వైద్య బృందం రోగులకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులు అందిస్తారు. అంతేకాకుండా, అవసరమైన వారికి ఉచిత ఆపరేషన్ సేవలు కూడా అందించ బడతాయి. వైద్య సలహాలు, చికిత్సల వివరాలు కూడా అందించనున్నారు. కోహెడ మండలంతో పాటు పరిసర ప్రాంత ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసు కోవాలని నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు. ఈ ఉచిత వైద్య శిబిరం స్థానిక ప్రజలకు ఆరోగ్య పరిరక్షణలో దోహదపడుతుందన్నారు.

## సముద్రాల గ్రామంలో ఇన్నోవేషన్ పార్క్ స్థల పరిశీలన



కోహెడ డిసెంబర్.18(ప్రజా జ్యోతి)

హుస్నాబాద్ రెవెన్యూ డివిజనల్ అధికారి (ఆర్డీఓ) వి. రామ్మూర్తి బుధవారం కోహెడ మండలంలోని సముద్రాల గ్రామాన్ని సందర్శిం చారు. ఇక్కడ ఏర్పాటు చేయనున్న ఇన్నోవేషన్ పార్క్ కోసం స్థలాన్ని పరిశీలించడం జరిగింది. ఈ సందర్శనలో ఆర్డీఓతో పాటు కోహెడ తహసిల్దార్ కె. సురేఖ, మండల గిర్దవార్ జి. సురేందర్ పాల్గొన్నారు. పార్క్ ఏర్పాటుకు అనుకూలమైన ప్రదేశాన్ని గుర్తించడంపై సంబంధిత అధికారులు చర్చలు జరిపారు.ఈ ఇన్నోవేషన్ పార్క్ ద్వారా యువతకు కొత్త అవకాశాలు కల్పించడం, మండలాభివృద్ధికి దోహద పడే విధంగా చర్యలు చేపట్టనున్నట్లు అధికారులు పేర్కొన్నారు.

## కోహెడలో అయ్యప్ప స్వామి ఆలయ నిర్మాణానికి భూమి పూజ

కోహెడ డిసెంబర్.18(ప్రజా జ్యోతి)

కోహెడ మండల కేంద్రంలో బుధవారం అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో హరిహర తనయుడు అయ్యప్ప స్వామి వారి దేవాలయ నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. సాయి బాబా దేవాలయం ప్రక్కన నిర్వహించిన ఈ పూజను శ్రీ శ్రీ శ్రీ త్రిదండి చినజీయర్ స్వామి వారి శిష్యులు శేషం నవీన్ కుమార్ ఆచార్యులు కరకమలములచే నిర్వహించారు.కార్యక్రమం సందర్భంగా మండల ప్రజలందరి సహకారంతో ఆలయ నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయాలన్న సంకల్పాన్ని సభ్యులు వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో అయ్యప్ప సేవా సమితి సభ్యులు, గ్రామ నాయకులు, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# బైండ్ల కులాన్ని వెనుకబడిన కులంగా గుర్తించాలి

**- జస్టిస్ షమీమ్ అక్తర్ కు వినతి పత్రం అందజేసిన బైండ్ల సంఘం ప్రతినిధులు**

చిన్నకోడూర్, డిసెంబర్ 18(ప్రజా జ్యోతి):

సుప్రీం కోర్ట్ తీర్పు నేపథ్యంలో ఎస్సి వర్గీకరణ ఏకసభ్య కమిషన్ బహిరంగ విచారణ కరీంనగర్ జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించనైనది .ఈ సందర్భంగా ఏకసభ్య కమిషన్ చైర్మన్ డా,జస్టిస్ షమీమ్ అక్తర్ ను బైండ్ల కులస్తులను సామాజికంగా, ఆర్థికంగా, విద్య, ఉద్యోగ, ఉపాధి, రాజకీయంగా వెనుకబడిన కులంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు మిట్టపల్లి గణేష్ ,సిద్దిపేట జిల్లా అధ్యక్షులు మారపాక శివకుమార్ ,కార్యదర్శి బచ్చలి బాబు విజ్ఞప్తి చేశారు. సందర్భంగా కమిషన్ తో మాట్లాడుతూ... 2011 జనాభా గణంకాల ప్రకారం కేవలం 19 వేల జనాభా మాత్రమే బైండ్ల కులాన్ని చూపించారని అవి తప్పుదు లెక్కలుగా పరిగణించి, ప్రస్తుతం జరుగుతున్న సర్వే ప్రకారం బైండ్ల జనాభాను పరిగణలోకి తీసుకొని సుమారు 6 లక్షల పైచిలుకు జనాభా కలిగిన బైండ్ల కులానికి న్యాయం చేయాలని అన్నారు. బైండ్ల పూజారులు గ్రామదేవతల పండుగలు చేసుకుంటూ జీవనం సాగిస్తారని తెలియజేస్తూ కమిషన్ ముందు జమిడిక వాయిద్యాలతో కళా ప్రదర్శన చేశారు. కమిషన్ ఆ కళ ప్రదర్శనను నిషితంగా పరిశీలించి వీడియో రికార్డు చేసుకొని ప్రభుత్వ నివేదికలో పొందుపరుస్తామన్నారు. ఏకసారుప్యత కలిగిన సమూహాలైన



గ్రామదేవతల పూజారులు, బైండ్ల, పంబాల, కొలుపుల, ద్యావతి, అసాదుల, పోతారాజులను ఎస్సి . ఏ జాబితాలో చేర్చి 7% శాతం తగ్గకుండా రిజర్వేషన్ కల్పించాలని కమిషన్ కు విజ్ఞప్తి చేశారు .ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మిట్టపల్లి భరత్ కుమార్, కోశాధికారి మిట్టపల్లి రాంబాబు, జిల్లా ఉపాధ్యక్షులు వేముగంటి కుమారస్వామి, మిట్టపల్లి సుధాకర్, జిల్లా కార్యదర్శి వేముగంటి రాజు, మిట్టపల్లి ప్రసాద్, జిల్లా కార్యవర్గ సభ్యులు మిట్టపల్లి రాజు, మిట్టపల్లి పరశురాములు, మిట్టపల్లి కనకయ్య, మిట్టపల్లి వంశీ, వేముగంటి సాయికిరణ్, హుస్నాబాద్ మండల అధ్యక్షుడు వేముగంటి విజయ్, కార్యవర్గ సభ్యులు సాయి, రఘు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ కార్మికుల జీతాలు వెంటనే మంజూరు చేయాలని డిమాండ్

**- బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ మాంకాల రమేష్**

కోహెడ డిసెంబర్.18(ప్రజా జ్యోతి)

గ్రామపంచాయతీ కార్మికుల జీతాలు వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేసిన బస్వాపూర్‌లో బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ మాంకాల రమేష్, కోహెడ మండలంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికుల పట్ల అన్యాయం చేస్తోందని ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అందరికీ న్యాయం జరిగే ప్రజా పాలనను ఆశిస్తామని చెబుతున్నప్పటికీ, గ్రామపంచాయతీ కార్మికులు తమ హక్కైన జీతాల కోసం అడిగితే వారిని అరెస్టు చేయడం ప్రజా పాలనా? అని ప్రశ్నించారు. గ్రామపంచాయతీ కార్మికుల కష్టాలను గుర్తించి, వారి పెండింగ్ జీతభత్యాలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. గ్రామాల్లో పరిశుభ్రతను మెరుగుపరిచే బాధ్యత గ్రామ పంచాయతీ కార్మికుల భుజాలపై ఉంది. వారు రోజూ కష్టపడి గ్రామాల శుభ్రతను పాటి స్తున్నారు. అలాంటి వారికి నెల నెల జీతాలు సమయానికి అందించ కపోవడం అన్యాయ మని తెలిపారు. ప్రతి నెల 1వ తారీఖున కార్మికుల జీతాలు అందేలా చర్యలు తీసుకోవాలని,



వారి సేవలకు న్యాయం చేసే విధంగా వారిని రెగ్యులర్ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు."వీరికి రావాల్సిన అన్ని హక్కులను కల్పించి, వారి భవిష్యత్తు భద్రత కల్పించాల్సిన అవసరం ఉంది" అని మాంకాల రమేష్ అన్నారు.

# వరి నారు దశలో సస్యరక్షణ చర్యలు తప్పనిసరి

**- ఏఓ నాగార్జున**

తొగుట డిసెంబర్18 (ప్రజా జ్యోతి ):

తొగుట మండలంపెద్ద మాసాన్ పల్లి మరియు బండారుపల్లి గ్రామాల్లో వరి నారు మడులను బుధవారం ఏఓ నాగార్జున సందర్శించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ వరి నారు దశలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలి అని రైతులకు సూచించారు. ఉదయాన్నే నీళు పెట్టి సాయంత్రం నీళ్లను తీసేయాలి నారు పై మంచు పడకుండా నారు పైన కవర్ పైన కప్పుకోవాలి. నారు పై అక్కడక్కడ తుప్పు పట్టిన మచ్చలాగా కనిపించి నట్లయితే జింక్ సల్ఫేట్ రెండు గ్రాములు లీటర్ నీటికి కలిపి పిచికారి చేసుకోవాలి అదేవిధంగా నారు ఎర్రబడినట్లయితే మ్యానుకోజెబ్ o కార్బన్ డైజిమ్ పొడిని రెండు గ్రాములు లీటర్ నీటికి కలిపి పిచికారి చేసుకోవాలి .నారు



పెరుగుదలకు 19:19:19 ద్రవ పోషకాలు 10 గ్రాముల లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి లేదా ఎకరం నారుకి కిలో పొటాష్ చల్లుకోవాలి. ముఖ్యంగా వరి నారు దశలో ఆకుల అంచుల్లో కాండం తొలుచు పురుగు గుడ్లని గమనించి వాటి నివారణకు వేప నూనెతో పిచికారి చేసుకోవాలి. నారు పీకే వారం రోజులు ముందు ఎకరానికి సరిపడే నారుమడికి 900 గ్రాముల కార్బోఫ్యూరాన్ 3జీ గుళికలను చల్లుకున్నట్లయితే వరిలో కాండం తొలుచు పురుగు నివారించవచ్చునని తెలిపారు.

# రాజు అకాల మరణం బాధాకరం

తొగుట డిసెంబర్18 (ప్రజా జ్యోతి) :

గుండె పోటుకు గురై వెంకట్రావుపేట కు చెందిన బొగ్గుల రాజు (27) అకాల మరణం చెందడం బాధాకరమని మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి విచారం వ్యక్తం చేశారు. గ్రామానికి చెందిన యువరైతు బొగ్గుల రాజు (27) వ్యవసాయం చేస్తూ భార్య కవిత, కుమారుడు అశ్వంత్ (10) అరణ్య (7) లను పోషించుకునే వాడు ఈ క్రమంలో మంగళవారం అర్ధరాత్రి అనారోగ్యానికి గురికావడం తో లక్ష్మక్క పల్లి లోని ఆర్వీఎం ఆసుపత్రికి తరలించారు. చికిత్స జరుగుతున్న క్రమంలో పలుమార్లు గుండె పోటు రావడం తో మరణించాడు చిన్న వయసులోనే గుండె పోటు కు గురికావడం తో వారి కుటుంబం ఆగమైపోయింది.. రాజుపై ఆధారపడిన భార్య కవిత తో పాటు కుమారుడు అశ్వంత్ (10) కుమార్తె అరణ్య (7) గూడు చేదిరిన పక్షుల్లాగా అనాథల య్యారు. వీరి కుటుంబాన్ని మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి పరామర్శించి ఆర్థిక సహాయం



అందించడం జరిగింది. వారి కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. పరామర్శించిన వారిలో నాయకులు బండారు స్వామి గౌడ్, సుతారి రాములు, గంగోళ్ల అంజయ్య, ఎంగలి రాములు, లక్ష్మణ్, కంకణాల స్వామి, కనకరాజు,ఎంగలి రాజు, సుతారి ఆంజనేయులు, లక్ష్మణ్, మిద్దె సురేష్, రాంబాబు తదితరులు ఉన్నారు.

# నిరుపేద కుటుంబాలకు సీఎం సహాయనిధి పేద ప్రజలకు వరం

**- దుబ్బాక నియోజకవర్గ మన్ కీ బాత్ కన్వీనర్ ముత్యాల శ్రీనివాస్**

రాయపోల్/ దౌల్తాబాద్ డిసెంబర్ 18 ప్రజాజ్యోతి

పేద ప్రజలు అనారోగ్యానికి గురైతే కార్పొరేట్ ప్రైవేట్ ఆసుపత్రులలో చికిత్స తీసుకోవాలంటే ఎంతో కష్టతరమవుతుందని సీఎం సహాయనిధి పథకం ద్వారా లబ్ధిపొందుతూ మెరుగైన వైద్యం చేసుకోవడానికి ఎంతో ఉపయోగపడుతుందని దుబ్బాక నియోజకవర్గ మన్ కీ బాత్ కన్వీనర్ ముత్యాల శ్రీనివాస్ అన్నారు. బుధవారం దౌల్తాబాద్ మండలం దొమ్మాట గ్రామంలో లబ్ధిదారులకు సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు ఆదేశాల మేరకు దొమ్మాట గ్రామంలో అందే బాలగౌడ్ కు రూ.37,500 వేల సీఎం సహాయ నిధి చెక్కును అందజేయడం జరిగిందన్నారు. నిరుపేద కుటుంబాల ప్రజలు అనారోగ్యానికి గురైతే వైద్యం చేయించుకోవాలనుకుంటే ఎంతో ఖర్చుతో కూడుకున్నదని అలాంటిది సీఎం సహాయ నిధి ద్వారా కార్పొరేట్ ఆసుపత్రులలో కూడా చికిత్స తీసుకోవచ్చున్నారు. పేదల పక్షాన పోరాడే ప్రజా నాయకులు ఎంపీ రఘునందన్ రావు, ఆయన సహకారంతోనే



సీఎం సహాయం నిధి చెక్కులు పంపిణీ చేయడం జరిగిందన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఎవరు అనారోగ్యానికి గురైన సీఎం సహాయంనిధి పథకం ద్వారా లబ్ది పొందాలని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దొమ్మాట శక్తి కేంద్ర ఇన్చార్జి రంజిత్ గౌడ్, బూత్ అధ్యక్షులు భాను, శ్రీకాంత్, నాయకులు ప్రవీణ్, స్వామి, యాదగిరి, స్వామి తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగులకు ప్రత్యేక ఆరోగ్య శిబిరం ఏర్పాటు

**- 9 మంది అనుభవిజ్ఞులైన వైద్యాధికారులతో ఉచిత వైద్య పరీక్షలు,**

**- ఈనెల 20 శుక్రవారం మెదక్ జిల్లా వైద్యశాలలో దివ్యాంగులకు వైద్య శిబిరం నిర్వహణ**

**- మెదక్ జిల్లాలో దివ్యాంగులు వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి**

మెదక్ (ప్రజాజ్యోతి ), డిసెంబర్-18



దివ్యాంగుల కొరకు ఈనెల 20వ తారీకు శుక్రవారం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి దివ్యాంగుల వైద్య శిబిరం ఏర్పాటుపై ఆయన మాట్లాడుతూ గత దివ్యాంగుల ప్రత్యేక ప్రజావాణిలో దివ్యాంగులకు వైద్య శిబిరం ఏర్పాటు చేస్తామని చెప్పడం జరిగిందని సంబంధిత జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, డి ఆర్ డి ఓ, డి డబ్ల్యు ఓ అధికారుల సమన్వయంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. దివ్యాంగుల ఆరోగ్య పరిరక్షణపై పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని, అన్నారు. మెదక్ జిల్లా ఆసుపత్రిలో ఈనెల 20 శుక్రవారం ఉచిత వైద్య శిబిరంలో ఈశ్వర్ దాస్ (జనరల్ సర్జన్), సురేందర్ (ఆర్థోపెడిక్,) పావని( స్త్రీ వైద్యనిపుణులు), డి కిరణ్ (ఈ ఎన్ టి), డాక్టర్ రాజేష్ (ఆప్తమాలజిస్ట్,),డాక్టర్ గ్రేస్ (ఫిజియోథెరపిస్ట్), డాక్టర్ ప్రదీప్ (మానసిక వైద్య నిపుణులు), మాధవి (డెంటల్ సర్జన్,) డాక్టర్ కరుణాకర్ (ఫిజియోథెరపిస్ట్,ఊపిరితిత్తులు శ్వాసకోశ వ్యాధి నిపుణులు) నిష్ణాతులైన వైద్యులచే దివ్యాంగులకు చికిత్సలు అందించడం జరుగుతుంది అన్నారు ఈ సదవకాశాన్ని దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# ఘనంగా మల్లన్న ఉత్సవాలు



నారాయణఖేడ్, ప్రజా జ్యోతి:

మండల పరిధిలోని జగన్నాథ్ పూర్ గ్రామంలో మంగళవారం మల్లన్న స్వామి బోనాలు ఘనంగా నిర్వహించారు. గ్రామంలో ప్రతి మహిళ బోనాలు ఎత్తుకొని మల్లన్న స్వామికి మొక్కులుచెల్లించారు. కోరిన కోరికలు తీర్చే కొంగుబంగారం మల్లన్న స్వామి భక్తుల అధిక సంఖ్యలో పాల్గొని మొక్కులు చెల్లించారు. గొల్ల కురుమలు డబ్బులు డోలు చప్పుళ్లతో నృత్యాలు నాట్యాలు చేశారు. అనంతరం ఒగ్గు కథలు చెబుతూ ఆలయ ప్రాంగణంలో దైవ నామ స్మరణతో మారు మోగింది. చుట్టు గ్రామ ప్రజలు పాల్గొన్నారు. వచ్చిన భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు కృష్ణ, ప్రకాష్, ప్రతాప్, రమేష్, బీరప్ప, భక్తులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# రైస్ మిల్ ప్రారంభోత్సవంలో జిల్లా అధ్యక్షుడు వీరేశం



కొల్చారం ప్రజా జ్యోతి

మండల పరిధిలోని వాణిజ్య వ్యాపార కేంద్రమైన రంగంపేటలో ముప్పిడి కృష్ణ నూతనంగా నిర్మించిన తిరుమల రైస్ మిల్ ప్రారంభోత్సవానికి జిల్లా రా రైస్ మిల్ల అధ్యక్షులు రాష్ట్ర కార్యదర్శి వీరేశం హాజరై ప్రత్యేక పూజలు చేశారు. వేద పండితుల మధ్య నిర్వహించిన శ్రీనివాస్ కళ్యాణం లో పాల్గొనితీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు వీరేశం మాట్లాడుతూ రైస్ మిల్లుల సమస్యలను పరిష్కరించేందుకు తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడు ఉంటాయని స్పష్టం చేశారు.అయన వెంట శ్రీనివాస్ రెడ్డి పురుషోత్తం , అశోక్, గౌత శేఖర్ నాగరాజు , రాగం సిద్దేశం, రమేష్ వేణు, శ్రీనివాస్, బబ్లు,ఆనంద్, శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

# జిల్లా స్థాయిలో ద్వితీయ స్థానం సాధించిన కొల్చారం ఖోఖో జట్టు

కొల్చారం ప్రజాజ్యోతి, డిసెంబర్ 18:

తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న సీఎం కప్ పోటీలలో కోకో విభాగం లో జిల్లా కేంద్రమైన మెదక్ పట్టణంలో బుధవారం జిల్లాస్థాయి ఖోఖో పోటీలు జరుగగా ఈ పోటీలలో మండల కేంద్రమైన కొల్చారం గ్రామానికి చెందిన ఖోఖో జట్టు ద్వితీయ స్థానం సాధించిందినట్లు కొల్చారం పిఈటి ప్రతాప్ సింగ్ తెలిపారు. మొదటి స్థానం కోరకు తీవ్రంగా శ్రమించిన క్రీడాకారులు తృటిలో మొదటి స్థానాన్ని చేజార్చుకుని, రెండవ స్థానంలో నిలిచారు. జిల్లా స్థాయిలో రెండవ స్థానం సాధించిన క్రీడాకారులను గ్రామస్తులు అభినందించారు. కాగా శివంపేట జట్టు మొదటి స్థానం సాధించారు. కార్యక్రమంలో పిఈటి ప్రతాప్ సింగ్ తో పాటు జట్టు కెప్టెన్ సుమంత్, వైస్ కెప్టెన్ రామకృష్ణ, ఇతర క్రీడాకారులు పాల్గొన్నారు.

# డాక్టరేట్ పొందిన అధ్యాపకునికి సన్మానం

నారాయణఖేడ్ :

స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అర్థశాస్త్ర అధ్యాపకునిగా పనిచేస్తున్న జి నారాయణ కు ప్రఖ్యాత జగదీశ్ ప్రసాద్ జబర్మల్ టిబ్రేవాల యూనివర్సిటీ డాక్టరేట్ ను ప్రధానం చేసింది. తెలంగాణ రాష్ట్రంలో సూక్ష్మ విత్తం పనితీరు సంగారెడ్డి జిల్లా పై సమీక్ష అనే అంశం పై పరిశోధన చేసినందుకు యునివర్సిటీ డాక్టరేట్ ను ప్రధానం చేసింది. ఈ సందర్భంగా నారాయణఖేడ్ లైన్స్ క్లబ్ సభ్యులు మారుమూల ప్రాంతం నుండి డాక్టరేట్ పొందడం చాలా ఆనందంగా ఉందని వారికి శాలువా కప్పి సన్మానించారు. అనంతరం నాగల్ గిద్ద ఎంఈఓ మన్మధ కిషోర్ మాట్లాడుతూ మారుమూల ప్రాంతం నుండి ఎంతో కష్టపడి డాక్టరేట్ పొందిన నారాయణ కి అభినందిస్తున్నామని తెలిపారు. నారాయణ ది రైకోడ్ మండలం హస్నాబాద్ గ్రామము. 2013 లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఏపీపీఎస్సీ ద్వారా కేవలం 8 డిగ్రీ అధ్యాపక పోస్టులకు జరిగినపరీక్ష లో సెలెక్ట్ అయి మొదట కర్నూల్ జిల్లాలో అపాయింట్మెంట్ అయి రాష్ట్ర విభజన తరువాత స్వరాష్ట్రం తెలంగాణ కు బదిలీ అయి ప్రస్తుతం నారాయణ ఖేడ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అధ్యాపకునిగా పనిచేస్తున్నాడు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాజయ్య, చంద్రశేఖర్ ఆచార్య వెంకట్రావు తదితర అధ్యాపకులు లైన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.



# ఘనంగా తిరుమల రైస్ మిల్ ప్రారంభం

**- అంగరంగ వైభవంగా శ్రీనివాసుని కళ్యాణం**

కొల్చారం , ప్రజాజ్యోతి (డిసెంబర్ 13)

గోవిందా గోవిందా శ్రీనివాస గోవిందా అంటూ వంద లాది మంది వెంకటేశ్వర స్వామి కీర్తనలతో రైస్ మిల్ ప్రాంగణమంతా మార్మోగింది. వాణిజ్య వ్యాపార కేంద్రమైన రంగంపేటలో నూతనంగా నిర్మించిన తిరుమల రైస్ మిల్లు ను సత్యనారాయణ స్వామి వ్రతం తో పాటు వెంకటేశ్వర స్వామి కళ్యాణం జరిపి, ప్రత్యేక పూజలు నిర్వహించి అంగరంగ వైభవంగా ప్రారంభించారు. ముప్పిడి కృష్ణ స్వగృహం ప్రక్కన నిర్మించిన మిల్లు లో తిరుపతి నుండి విచ్చేసిన వేద పండితులు మరియు గ్రామ పురోహితులు నాగరాజు స్వామి శర్మ మంత్రోత్సాహరణల మధ్య గణపతి పూజ చేపట్టి వెంకటేశ్వర స్వామి పంచామృత అభిషేకం, సహస్రనామ పూజ,మహా అలంకరణ, తీర్థ ప్రసాద వితరణ అనంతరం అన్న ప్రసాద వితరణ చేశారు. అతిథులను ముప్పిడి కృష్ణ దంపతులు సత్కరించారు. వెంకటేశ్వర స్వామి పాటలతో మారు మ్రోగింది. అత్యంత ఆధ్యాత్మికత ఉట్టిపడేలా.. దేవత మూర్తుల ఉత్సవ విగ్రహాలతో ప్రాంగణం మొత్తం శోభాయ మానంగా తీర్చిదిద్దారు. ప్రత్యేక పూజారులు శ్రీనివాస్ ని కళ్యాణం కార్యక్రమాన్ని ఉదయం ప్రారంభమై మధ్యాహ్నం గంట వరకు నిర్విరామంగా కొనసాగింది . ప్రత్యేకమైన మండపం ఏర్పాటు చేసి సర్వాంగా సుందరంగా రంగు రంగుల పువ్వులతో అలంకరించారు. ముందుగా శ్రీ విఘ్నేశ్వర చిత్రపటాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి విగ్రహానికి పాలాభిషేకం, నెయ్యాభిషేకం, నిర్వహించారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. వెలిగించారు. అత్యధిక సంఖ్యలో భక్తులు కార్యక్రమానికి హాజరై తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సివిల్ సప్లై అధికారి హరికృష్ణ, జిల్లా మార్కెటింగ్ అధికారి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా రారైస్ మిల్ అసోసియేషన్ అధ్యక్షులు రాష్ట్ర వైస్ కార్యదర్శి వీరేశం, మాజీ జడ్పీటీసీ శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ లు వెంకటేశం ,మానస శ్రీనివాస్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ అల్లు మల్లారెడ్డి, వేణు, జిల్లా అధ్యక్షులు స్టేట్ సెక్రటరీ వీరేశం,వెంకట్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి,పురుషోత్తం, అశోక్, గౌత శేఖర్, నాగరాజు, రాగం సిద్దేశం, రమేష్, వేణు, శ్రీనివాస్, బబ్లు, వివిధ పార్టీల నాయకులు, ప్రజా ప్రతి నిధులు, భారీ సంఖ్యలో అయ్యప్ప స్వాములు, అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.



## రామాలయంలో ధనుర్మాస ప్రత్యేక పూజలు



నాగర్ కర్నూల్, డిసెంబర్ 18ప్రజా జ్యోతి

నాగర్ కర్నూలు జిల్లా కేంద్రంలోని రామ్ నగర్ కాలనీలో గల సీతారామస్వామి దేవాలయంలో బుధవారం ధనుర్మాస ప్రత్యేక పూజలు వైభవంగా నిర్వహించినట్లు ఆలయ ప్రధాన అర్చకులు కందాడై వరదరాజన్ అయ్యంగార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు మూడవ రోజు నుండి వచ్చేనెల సంక్రాంతి పండుగ వరకు ప్రత్యేకంగా 30 రోజులపాటు రామాలయంలో ధనుర్మాస ప్రత్యేక పూజలు తెల్లవారుజామున 5:00 నుండి విశేషంగా నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు ప్రతిరోజు ఉదయం ఐదు గంటలకు సుప్రభాత సేవ తిరుప్పావై సేవ కాలం ప్రత్యేక భజనలు ప్రత్యేక నైవేద్యాలు ఊరేగింపు ప్రతిరోజు పాశురం యొక్క విశిష్టత ప్రవచనా తీర్థ ప్రసాదాల వితరణ అనంతరం గోదాదేవి అమ్మవారికి కుంకుమార్చన పుష్పార్చన అష్టోత్తర ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఇతర వివరాలకు 9440981253 ని సంప్రదించాలని కోరారు.

## చిన్నపిల్లలను పనిలో పెట్టుకుంటే చర్యలు తప్పవు

**-ట్రైన్ కలెక్టర్ గరీమా నూరుల**

**-బాలకార్మికుల,బాల్యవివాహాలపై మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన**



మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి,డిసెంబర్ 18 (ప్రజా జ్యోతి):

నారాయణపేట జిల్లా మఖ్తల్ పట్టణ కేంద్రంలోని ప్రధాన చౌరస్తాలతో పాటు బస్టాండ్ ఆవరణలో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాల కార్మికుల, బాల్యవివాహాలపై మాస్ అవేర్నెస్ ప్రోగ్రాం నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ట్రైన్ కలెక్టర్ గరీమా నూరుల పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడు తూ ఎవరైనా చిన్న పిల్లలను పనిలో పెట్టుకున్న లేదా చిన్నతనంలోనే బాల్య వివాహం చేయాలని ప్రయత్నించిన లేదా మానసికం గా హింసించిన అట్టి వ్యక్తులపై చట్టపరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించడం జరిగింది. అదే విధంగా ఇట్టి కార్య క్రమంలో పాల్గొన్న మఖ్తల్ ఎస్సై భాగ్యలక్ష్మి రెడ్డి బస్టాండ్ ఆవరణలో ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ చిన్నపిల్లలను వేధించడంతోపాటు వారికి చిన్నతనం లోనే పెళ్లిళ్లు చేయాలని ఆలోచన చేసిన లేదా చేయాలని చూసినా అట్టి వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసు కోబడునని పిల్లల్ని పనిలో పెట్టుకోవడం చిన్న తనంలోనే పెళ్లిళ్లు చేయడం చట్టరీత్యా నేరమని చట్టాల గురించి అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చైల్డ్ కోఆర్డినేటర్ నర్సింలు, లీగల్ అడ్వకేట్ కవిత, కౌన్సిలర్ విజయ్,ఓ ఆర్ డబ్ల్యు సుజాత,మరియు ఆర్టీసీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ పాస్ పర్సంటేజ్ లో జిల్లాను ప్రథమ స్థానంలో నిలపాలి

**- ఇంటర్మీడియట్ విద్యా బోధనలో సమూల మార్పులు అవసరం**

**- విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధనా మెలుకువలు అవసరం**

**- మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

మెదక్ (ప్రజాజ్యోతి ), డిసెంబర్-18

మెదక్ జిల్లా ఇంటర్మీడియట్ 100% ఉత్తీర్ణత లక్ష్యంగా సంబంధిత ప్రిన్సిపల్ పనిచేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ కార్యాలయంలో ఇంటర్మీడియట్ అధికారి మాధవి ఆధ్వర్యంలో ఇంటర్మీడియట్ కళాశాలల ప్రిన్సిపల్స్‌తో కలెక్టర్ సమీక్షిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్పొరేట్ కళాశాలలకు దీటుగా ప్రభుత్వం అన్ని వసతులు మెరుగుపరుస్తుందని దానికి అనుగుణంగా లక్ష్యాలను సాధించడంలో నిరంతరం శ్రమించ చాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఇంటర్మీడియట్ పాస్ పర్సంటేజ్ పెరగాలంటే డ్రాప్ అవుట్స్ నివారించాల్సిన అవసరం ఉందని చెప్పారు. ప్రాధాన్యత క్రమంలో ప్రతి యొక్క విద్యార్థి హాజరు శాతాన్ని గమనించాలన్నారు. గ్రౌండ్ బేస్ లెర్నింగ్ విధానాన్ని అమలుపరిచి బోధన నైపుణ్యాలు మెరుగు పరచాలన్నారు నారాయణ చైతన్య కళాశాలలకు దీటుగా బోధన జరగాలన్నారు. ఇంటర్మీడియట్ చదువుల తో ఏ ఒక్కరికి ఉద్యోగం అనేది సాధ్యపడదని మినిమం క్వాలిఫికేషన్ డిగ్రీగా ఉన్నదని చెప్పారు ఇంటర్ ఫస్టియర్ సెకండియర్ కళాశాల వారీగా ప్రత్యేక యాక్షన్ ప్లాన్ తయారు చేయాలన్నారు. గత సంవత్సరం సెకండ్ ఇయర్ లో ఉత్తీర్ణత అయిన వారిని దృష్టిలో పెట్టుకుని ఈ సంవత్సరం లక్ష్యాల మేరకు ఈ శాతాన్ని పెంపు దిశగా కృషి చేయాలి అన్నారు డ్రాప్స్ తగ్గించాలి బోధన నైపుణ్యాలు మెరుగుపడాలి, విద్యార్థుల తో మమేకమై గుణాత్మక విద్యను అందించాలని చెప్పారు. విద్యా బోధనలో సమూల మార్పులు తీసుకోవాలని విద్యార్థులకు ఫిజిక్స్ అంటే భయాన్ని విడాలని అన్ని సబ్జెక్టుల మీద దృష్టి పెట్టి గుణాత్మక విద్య బోధించాల న్నారు, స్టూడెంట్ వారీగా యాక్షన్ ప్లాన్ తయారు చేయాలని చెప్పారు సిలబస్ ముగింపుకు దగ్గరలో ఉందని ప్రాధాన్యత పాఠ్యాంశాల ను రివిజన్లో భాగంగా మరలా బోధించాలని చెప్పారు. బట్టీ ఇజాన్ని పక్కనపెట్టి ఫార్ములా గురించి విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో చెప్పాల న్నారు ఇంటర్మీడియట్ పూర్తి అయిన వెంటనే బాల్య వివాహాలు చేయడానికి విద్యార్థిని తల్లిదండ్రులు పూనుకుంటారని వీటిని నిర్మూలి ంచాలంటే జిల్లా సంక్షేమ శాఖ, పంచాయతీరాజ్ శాఖల సమన్వయంతో చర్యలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత ప్రిన్సిపల్స్, తదితరులు పాల్గొన్నారు.

# సీఎం సహాయనిధి చెక్కులు అందజేసిన ఉమ్మడి జిల్లా మాజీ ప్రణాళిక సంఘం సభ్యులు నాగేష్ షేట్కార్

**నారాయణఖేడ్ 18 డిసెంబరు ప్రజాజ్యోతి:**

నారాయణఖేడ్ నియోజకవర్గం లోని కొత్తపల్లి గ్రామానికి చెందిన శ్రీకాంత్ కు 60,000 ర్యాకల్ గ్రామానికి చెందిన ప్రభాకర్ గౌడ్ కు 60,000 సిర్గాపూర్ మండల్ చీమల్ పాడ్ గ్రామానికి కే లక్ష్మి కి 24,000 పెద్ద శంకరం పేట్ మండల్ కమలాపూర్ గ్రామానికి చెందిన రాజు కు 60,000 పెద్ద శంకరం పేట్ పట్టణ నికి చెందిన శోక్రా బి కి 9,500పెద్ద శంకరం పేట్ కమలాపూర్ గ్రామానికి చెందిన ఎరుకల పోచయ్య కు 60,000 పెద్ద శంకరం పేట్ పట్టణానికి చెందిన కమ్మరి రమేష్ కు 16,000 నిజం పేట్ మండల్ గ్రామానికి చెందిన శాంతమ్మ కు 24,000 మనూర్ మండల్ దోవూర్ తాండకు చెందిన దాక్యానాయక్ కు 60,000 సీఎం సహాయనిధి నుండి మంజూరు అయినా చెక్కులను ఉమ్మడి మాజీ ప్రణాళిక సంఘం సభ్యులు నాగేష్ షేట్కార్ మరియు పీసీసీ సభ్యులు కే శ్రీనివాస్ బాధిత కుటుంబ సభ్యులకు చెక్కులను అందించారు. అన్నీ యెడల మా కాంగ్రెస్ ప్రభుత్వం బాధితులందరికి సహాయ సహకారాన్ని అందిస్తాము అని నాయకులు తెలియజేశారు. ఈ



కార్యక్రమం నాగల్గిద్ద మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాణిక్ రావు పటేల్, నారాయణఖేడ్ నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులు సాయిలు, నారాయణఖేడ్ నియోజకవర్గం ఎస్టీ సెల్ అధ్యక్షులు నెహ్రూ నాయక్, సిర్గాపూర్ మండల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నాగేష్ చారి, మాజీ జడ్పీటీసీ చందర్ నాయక్, నారాయణ రెడ్డి, విట్టల్ రెడ్డి, సంగమేష్ సేట్, పెద్ద శంకరం పేట్ పట్టణ అధ్యక్షులు గంగారెడ్డి, సతీష్ చారి, మాజీ పి ఎ సి ఎస్ డైరెక్టర్ సత్యం, కొండల్ రెడ్డి, వీరన్న, మారుతీ, వైజ్యనాథ్ పటేల్, నర్సింలు, తదితరులు కలరు.

# లగచర్ల రైతులకు రాష్ట్ర ప్రభుత్వం న్యాయం చేస్తుంది

**నాగర్ కర్నూల్ డిసెంబర్ 19 (ప్రజా జ్యోతి ప్రతినిధి)**

లగచర్ల రైతులకు అన్ని విధాలా రాష్ట్ర ప్రభుత్వం న్యాయం చేయడానికి కట్టుబడి ఉందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వెంకట్రామిరెడ్డి అన్నారు. బుధవారం తిమ్మాజీపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మంగళవారం నిర్వహించిన బీఆర్ఎస్ పార్టీ ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహించిన బీఆర్ఎస్ పార్టీ నాయకులకు కౌంటర్ ఇస్తూ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడారు. గత పది సంవత్సరాలుగా బీఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు ఏకా కాలంలో ఒక్క లక్ష రైతు రుణమాఫీ చేస్తామని చెప్పి రైతులకు మోసం చేసిన ఘనత బీఆర్ఎస్ పార్టీ కి చెల్లిందని రైతుల గురించి మాట్లాడే నైతిక అర్హత లేదని బీఆర్ఎస్ పార్టీ నాయకులకు హితవు పలికారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెడుతున్న పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం పైన ఓర్వలేకనే బీఆర్ఎస్ పార్టీ నాయకులు రైతులకు రాష్ట్ర ప్రజలకు రెచ్చగొడుతున్నారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రైతులకు ఇచ్చిన మాట ప్రకారం రెండు లక్షల రుణమాఫీ చేసిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కే దక్కుతుందన్నారు. రాష్ట్ర ప్రజలకు రెండు వందల ఉచిత విద్యుత్ అందిస్తున్న అదేవిధంగా మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం ఐదు వందల రూపాయలకే అందిస్తున్న గ్యాస్ సిలిండర్ అదేవిధంగా పేదలకు రాజీవ్ ఆరోగ్యశ్రీ



ద్వారా పది లక్షల రూపాయలకు పెంచడం జరిగిందన్నారు. స్థానిక ఎన్నికల దృష్టిలో పెట్టుకొని బీఆర్ఎస్ పార్టీ ఉనికి పోతుందనే భయం చుట్టుకుందన్నారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో ప్రజలే గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. కేవలం ఏడాదిలోనే నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించిన ఘనత కాంగ్రెస్ పార్టీదని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ జిల్లా యూత్ జనరల్ సెక్రెటరీ దానం బాలరాజు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహమ్మద్ ఉస్మాన్, లక్ష్మీనారాయణ, మాధవులు, వెంకట్ రాములు, చిలుక ఎల్లారెడ్డి, మహమ్మద్ జమీరుద్దీన్, నాగసాయిలు, మహవీర్, మాసయ్య, ఆవంచ శ్రీశైలం,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం మారి ఏడాది అయిన మారని సీఎం బొమ్మ

**– బాలనగర్ తాసిల్దార్ కార్యాలయంలో ధరణి బోర్డులో దర్శనమిస్తున్న మాజీ సీఎం కేసీఆర్**

**జడ్చర్ల డిసెంబర్ 18 (ప్రజా జ్యోతి)**

ఇంకా అక్కడ సీఎం కేసీఆర్ అనే భ్రమలో ఉన్నారు అక్కడి అధికారులు తెలంగాణ రాష్ట్రంలో నూతన ప్రభుత్వం ఏర్పడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి ప్రమాణం స్వీకారం చేసి సంవత్సరం పూర్తి అయినా ఇంకా పాత సీఎం కేసీఆర్ బొమ్మలతోని బోర్డులు దర్శనమిస్తుండడంతో నియోజకవర్గం లోని బాలనగర్ తాసిల్దార్ కార్యాలయానికి కార్యాలయం కి వెళ్లే వారికి మన సీఎం రేవంత్ రెడ్డి కేసీఆర్ అనే ఆలోచన కలిగిస్తుంది. తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం పోయి నూతన ంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తి అయి ధరణి పోర్టల్ కూడా పూర్తిగా ప్రక్షాళన అయింది కానీ బాలానగర్ తాసిల్దార్ కార్యాలయం వద్ద ఉన్న ధరణి కార్యాలయానికి ఉన్న బోర్డులో ఇంకా మాజీ సీఎం కేసీఆర్ బొమ్మ దర్శనమిస్తుంది బాలనగర్ తాసిల్దార్ కార్యాలయం వద్ద ధరణి పోర్టల్ కార్యాలయానికి గత ప్రభుత్వ హయాంలో మాజీ సీఎం కేసీఆర్ ఫోటోతో బోర్డు ఏర్పాటు చేశారు. ప్రభుత్వం మారిన వెంటనే నూతన సీఎం ఫోటోతో బోర్డు ఏర్పాటు చేయాల్సి ఉంది కానీ నూతన ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తయిన కూడా ఇప్పటికీ పాత




సీఎం కేసీఆర్ బొమ్మ దర్శనమిస్తుండడంతో ఇక్కడ అధికారుల తీరుపై పరువు విస్మయం వ్యక్తం చేస్తున్నారు ఇప్పటికైనా అధికారులు పాత సీఎం ఫోటోను తొలగించి ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి ఫోటోతో నూతన బోర్డు ఏర్పాటు చేస్తారో లేదో వేచి చూడాలి.

## 9వ రోజుకు చేరిన సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె



**నాగర్ కర్నూల్ (టౌన్),డిసెంబర్ 18 ప్రజా జ్యోతి**

విద్యాశాఖలోని సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె 9వ రోజుకు చేరింది. సమ్మెలో భాగంగా బుధవారం ఉద్యోగులు పట్టణంలో ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ కూడాలో మానవహారం నిర్వహించి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి తమ హక్కులను సీఎం రేవంత్ రెడ్డి నెరవేర్చాలని కోరారు. నిన్న మరణించిన ఎస్ ఏ ఉద్యోగి హైమావతి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి హైమవతి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ముఖ్య మంత్రి రేవంత్ హనుమకొండ లోని ఏకశిలా పార్కు దీక్ష శిబిరంలో ఇచ్చిన హామీ మేరకు సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని, తక్షణమే పేస్కేల్ అమలు చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రభుత్వ నియామకాలలో వెయిటేజ్ కల్పించాలని, హెల్త్ ఇన్సూరెన్స్ కల్పించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రకాష్, సందీప్, సాయికుమార్, సుధాకర్, కురుమయ్య మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ స్థలాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్





**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి డిసెంబర్18**

నారాయణపేట జిల్లా కేంద్రం శివారులోని పలు ప్రభుత్వ స్థలాలను జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ బుధవారం పరిశీలించారు. నారాయణపేట కొండారెడ్డి పల్లి చెరువు మార్గంలోని 104 సర్వే నంబర్ లో గల దాదాపు 20 ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని కేంద్రీయ విద్యాలయం నిర్మాణం కోసం పరిశీలించారు. అలాగే సింగారం వద్ద నూతన కలెక్టరేట్ వెనక వైపున గల 31 సర్వే నంబర్ లోని ప్రభుత్వ స్థలాన్ని జిల్లా మహిళా సమాఖ్య భవన నిర్మాణం కోసం పరిశీలించారు. ఆయా స్థలాలకు సంబంధించిన పూర్తి వివరాలతో కూడిన ప్రతిపాదనలను సిద్ధం చేసి నివేదిక ఇవ్వాలని జిల్లా కలెక్టర్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ మొగులప్ప, ఆర్డీవో రామ చంద్రనాయక్, అడిషనల్ డిఆర్డిఓ అంజయ్య, తహసిల్దార్ అమరేంద్ర కృష్ణ, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

## టీ వనం సెంటర్ ను ప్రారంభించిన ఎస్సైలు

### - నిరుద్యోగులు స్వయం ఉపాధితో బ్రతకాలి

గద్వాల్ (ప్రజా జ్యోతి) డిసెంబర్ 18:




గద్వాల్ జిల్లా కేంద్రంలో టి వనం సెంటర్ ను ప్రారంభించిన ఎస్సైలు, గద్వాల్ మండలం గద్వాల్ రూరల్ పోలీస్ స్టేషన్ సమీపంలో టి వనం సెంటర్ ను ప్రారంభించ దానికి ముఖ్య అతిథులుగా నరేష్, కిరణ్ కుమార్ ఆహ్వాన మేరకు గద్వాల్ రూరల్ ఎస్సై శ్రీకాంత్ మరియు ట్రాఫిక్ ఎస్ఐ బాలచంద్రుడు కలిసి బుధవారం టి వనం సెంటర్ ను ప్రారం భి ం చారు. అనంతరం ఎస్సైలు మాట్లాడుతూ, ప్రతి నిరుద్యోగులు స్వయం ఉపాధిని కల్పించుకొని నలుగురికి ఉపాధి అవకాశాలు కల్పించాలని గద్వాల్ రూరల్ ఎస్సై శ్రీకాంత్ మరియు ట్రాఫిక్ ఎస్ఐ బాల చంద్రుడు సూచించారు. టీ వనం సెంటర్ కు వస్తున్న ప్రజలకు శుభ్రతతో రుచికరమైన టి, అందజేసి వినియోగదారులను ఆకట్టు కోవాలని సూచించారు. ఈ కార్యక్రమం లో కిరణ్ కుమార్, నరేష్ కుమార్, పాండు ముదిరాజ్. యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.

## అర్హత కలిగిన రైతులందరికీ రుణమాఫీ వర్తింప జేయాలి

### - డీసీసీబీ పరిధిలో మిగిలిన రైతులకు రుణామాఫీ ఇవ్వాలి

### - పి ఎ సి ఎస్ చైర్మన్ తలసాని జనార్దన్ రెడ్డి




కల్వకుర్తి, డిసెంబర్18 (ప్రజా జ్యోతి):

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న రుణమాఫీ పథకంలో భాగంగా మిగిలిపోయిన రైతులందరికీ రుణమాఫీ ఇవ్వాలని కల్వకుర్తి పీఏసీఎస్ చైర్మన్ తలసాని జనార్దన్ రెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం పాలమూరు జిల్లా కేంద్రంలో జరిగిన మహబూబ్నగర్ మహాజన సభలో డిసిసిబి చైర్మన్ మామిళ్ళపల్లి విష్ణువర్ధన్ రెడ్డికి రైతు రుణమాఫీకి సంబంధించిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సహకారసంఘాల లో ఋణ మాఫీ కానీ రైతు ల జాబితా ఇచ్చామని అన్నారు. కల్వకుర్తి డీసీసీబీ బ్రాంచ్ లో రుణమాఫీ కాకుండా మిగిలిన రైతులు చాలా మంది కార్యాలయం చుట్టూ తిరిగుతూ ఇబ్బంది పడుచున్నారని పేర్కొన్నారు. డిసిసిబి చైర్మన్ వెంటనే స్పందించి రుణమాఫీ కానీ రైతుల విషయం ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి వారికి వెంటనే రుణమాఫీ వర్తింప జేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో కల్వకుర్తి. రంగాపూర్. చారకొండ. మిడ్జిల్. చైర్మన్లు జనార్దన్ రెడ్డి. సురేందర్ రెడ్డి. గురువయ్య గౌడ్. శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

కల్వకుర్తి,డిసెంబర్ 18 (ప్రజాజ్యోతి):



వెల్దండ మండల పరిధిలోని నారాయణ పూర్ గ్రామానికి చెందిన బానవత్ కేశ్లీ అనారోగ్యంతో బాధపడుతూ మరణించింది. ఈ విషయం తెలుసుకున్న రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి వారి స్వగ్రామానికి వెళ్లి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారుఅనంతరం వారి కుటుంబాన్ని 5000/- వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కుటుంబానికి అన్ని వేళలా అండగా ఉంటామన్నారు. వారి వెంట తారాసింగ్, గ్రామ నాయక్, శ్రీను, హనుమంతు, లక్ష్మీపతి, తదితరులు ఉన్నారు.

## అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేసింది బి ఆర్ ఎస్ నాయకులు

శివ్వంపేట ప్రజాజ్యోతి డిసెంబర్ 18




రైతులను మభ్యపెడుతూ ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా నిరంకుశ పాలన చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలే బుద్ధి చెప్తారన్న మాజీ గ్రంథాలయం చైర్మన్ చంద్ర గౌడ్,బి ఆర్ ఎస్ మండల అధ్యక్షుడు రమణ గౌడ్,శివ్వంపేట మండల కేంద్రంలో బుధవారం నాడు మండల బిఆర్ఎస్ నాయకుల తో కలిసి అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేసిన మండల అధ్యక్షులు రమణ గౌడ్, చంద్ర గౌడ్, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 6 గ్యారంటీల పేరుతో ప్రజలను మోసగించి తెలంగాణ రాష్ట్రంలో నిరంకుశ పాలన సాగిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్తారని,రానున్న రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ఆగ్రహానికి గురవుతుందని వారు అన్నారు,లగచర్ల ఘటనలో కాంగ్రెస్ ప్రభుత్వం అతి ఉత్సాహంతో రైతులకు బేడీలు వేసింది అన్నారు,తక్షణమే వారిపై కేసులు ఉపసంహరించుకోవాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు,ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు యాదగౌడ్,కల్లూరు వెంకటేష్,బిక్షపతి రెడ్డి,గోవింద నాయక్,మండల బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు,

## ఎస్సీ వర్గీకరణను అడ్డుకుంటాం నేడు అసెంబ్లీని ముట్టడిస్తాం

### -మాల సంఘం పిలుపు

తాండూర్ డిసెంబర్ 18 ప్రజా జ్యోతి :



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణకు అను కూలంగా ప్రకటన చేస్తుందని ఉద్దేశంతో ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా 19న బుధవారం రోజున తెలంగాణ అసెంబ్లీని ముట్టడి స్తామంటూ తాండూర్ నియోజకవర్గ మాల సంఘం ప్రతినిధులు పిలుపు నిచ్చారు. రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ అమలు చేస్తే సహించేది లేదని మాల సంఘాల నాయకులు హెచ్చరించారు. ఎస్సి వర్గీకరణకు వ్యతి రేకంగా 19న అసెంబ్లీ ముట్టడికి తరలి రావాలంటూ పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా మాల సంఘం నాయకులు మాట్లాడుతూ తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ, ఎస్సీ వర్గీక రణకు వ్యతిరేకంగా లక్షల మందితో నేడు బుధవారం అసెంబ్లీ ముట్టడికి భారీ ఎత్తున తరలి వెళ్తున్నామని హెచ్చరించారు. సుప్రీంకోర్టు తీర్పును వ్యతిరేకిస్తున్నామని, అది తీర్పు కాదు.. సూచన మాత్రమేనని పేర్కొన్నారు. వర్గీకరణకు వ్యతిరేకంగా పార్ల మెంటులో చట్టం చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పటేల్ కిష్టయ్య, మల్లప్ప,జగదీశ్, హనుమంతు, ఎల్లప్ప, అంజిలప్ప, శ్రీనివాస్, రాములు, శేఖర్, కృష్ణ,విజయ్ కుమార్, నరేష్, కృష్ణ,కాశప్ప, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు షీ టీం పనితీరుపై అవగాహన




### - మహిళాల భద్రతే షీ టీమ్స్ లక్ష్యం

### - బాలికలను వేధింపులకు గురిచేస్తే టోల్‌ఫ్రీ నంబర్ 100, 181 కు సమాచారం ఇవ్వాలి

### - పరిగి సబ్ డివిజన్ షీ టీం ఇంచార్జ్ నర్సింహులు

పరిగి, డిసెంబర్ 18 (ప్రజాజ్యోతి):

వికారాబాద్ జిల్లా దోమ మండలం పరిధిలోని మోత్కూర్ జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో బుధవారం జిల్లా ఎస్పీ కె.నారాయణ రెడ్డి, పరిగి డిఎస్పీ శ్రీనివాస్ ఆదేశాల మేరకు పరిగి సబ్ డివిజన్ షీ టీం ఇంచార్జ్ నర్సింహులు సమక్షంలో విద్యార్థులకు షీ టీం పనితీరు, ఆన్ లైన్ మోసాలు,1930 ,సైబర్ నేరాల గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా షీ టీం ఇంచార్జీ నర్సింహులు మాట్లాడుతూ బాలికలను, మహిళలను వేధింపులకు గురిచేస్తే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. విద్యార్థులు చిన్న విషయాలకు ఆవేదనకు గురికాకూడదని మంచి ఆలోచనతో చదువుకోవాలని సూచించారు. బాలికల భద్రతే షీ టీమ్స్ లక్ష్యమని పాఠశాలలో కానీ, బయట ఎక్కడైన ఆకతాయిలు బాలికలను భయాందోళనలకు గురిచేసినా, వేధించినా, ఇబ్బందికరంగా మాట్లాడిన వెంటనే టోల్‌ఫ్రీ నంబర్ 100, 181 కు సమాచారం ఇవ్వాలని పరిగి సబ్ డివిజన్ షీ టీం ఇంచార్జీ నర్సింహులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్యంగా మహిళ పై జరుగుతున్న నేరాలు, నిర్భయ చట్టం, పోక్సో చట్టం, 100డైయల్ షీ టీం నం -181, సీసీ కెమెరాలు, బాల్య వివాహాలు, బాలకార్మిక వ్యవస్థ, కమ్యూనిటీ పోలిసింగ్, మానవ అక్రమ రవాణ, మద్యపాన నిషేధం, బ్యాంకింగ్ ఆన్లైన్ మోసాలు, గంజాయి నిర్మూలన, డ్రగ్స్ నిషేధం అదేవిధంగా సైబర్ క్రైం నం.1930 పై అవగాహన తోపాటు వివిధ అంశాలపై విద్యార్థిని విద్యార్థులకు లకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ జిఎహెచ్యం మలేశ్వర్, అధ్యాపక బృందం, విద్యార్థిని విధ్యర్థులు, గ్రామ మాజీ ఉప సర్పంచ్ శ్రీకాంత్, షీటీం సభ్యులు మనీషా, శోభ రాణి పాల్గొన్నారు.



# విద్యార్థులకు షీటీం అవగాహన సదస్సు

దోమ డిసెంబర్ 18 (ప్రజా జ్యోతి) :

వికారాబాద్ జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి మరియు పరిగి డిఎస్పి శ్రీనివాస్ ఆదేశానుసారం బుధవారం నాడు మండల పరిధిలోని మోత్కూర్ గ్రామంలో ని హైస్కూల్లో పరిగి సబ్ డివిజన్ షీ టీం ఇంచార్జ్ నర్సింలు సమక్షంలో అవగాహన కార్యక్రమము నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం, 1.మహిళల పై జరుగుతున్న నేరాలు, 2.నిర్భయ చట్టం ఫొక్సో యాక్ట్ గురించి, 3.100 డైయల్, షీటీం నం -181, 4.సీసీ కెమెరాలు, 5.బాల్య వివాహాలు, 6.బాల కార్మిక వ్యవస్థ, 7.కమ్యూనిటీ పోలిసింగ్, 8.మానవ అక్రమ రవాణా, 9.మద్యపాన నిషేధం, 10.బ్యాంకింగ్ ఆన్లైన్ మోసాలు, 11.గంజాయి నిర్మూలన, డ్రగ్స్ నిషేధం, 12.సైబర్ క్రైమ్స్ నెం1930 పై అవగాహన వివిధ అంశాలపై విద్యార్థిని విద్యార్థులకు లకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమం లో హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు మలేశ్వర్ మరియు అధ్యాపక బృందం, విద్యార్థిని విద్యార్థులు, గ్రామ మాజీ ఉప సర్పంచ్ శ్రీకాంత్, షీటీం సభ్యులు మనీషా, శోభ రాణి తదితరులు పాల్గొన్నారు.




## నేడు అంతారం గ్రామ శివారులోని చర్చిలో లోక రక్షకుడి జన్మదిన వేడుక

**- యేసు ప్రేమ పరిచర్యలు సంఘ కాపరి విక్టరీ మోజెస్ వెల్లడి**

తాండూర్ డిసెంబర్ 18 ప్రజాజ్యోతి:

తాండూరు మండలం అంతారం గ్రామ శివారులో కొనసాగుతున్న యేసు ప్రేమ పరిచర్యలు సరైన మార్గం ప్రార్థన మందిరంలో లోక రక్షకుడు ఏసుక్రీస్తు ప్రభువు వారి జన్మదిన వేడుకలను జరుపుకొనుటకు ఏర్పాట్లు చేయడం జరిగిందని సంఘ కాపరి కత్తి విక్టరీ మోజెస్ గౌడ్ ఒక ప్రకటనలో వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యేసు ప్రేమ పరిచర్యలు సరైన మార్గం ప్రార్థన మందిరంలో నేడు సాయంత్రం 6 గంటల నుంచి మిని క్రిస్టమస్ పండగ వేడుకలు జరుపు కునేందు గొప్పతనం అన్నారు. ఇంతటి మహోత్సరమైన కార్యాన్ని చేయుటకు అవకాశం కల్పించిన ఏసుక్రీస్తు ప్రభువు వారికి కృతజ్ఞతా స్తుతులు చెల్లిస్తున్నామన్నారు. ఇట్టి వేడుకలకు ముఖ్య అతిథులుగా ప్రధాన ప్రసంగికులు తాండూర్ మెథడిస్ట్ సెంట్రల్ చర్చి డి ఎస్ జనార్ధన్, రోహి పాస్టర్ ఫెలోషిప్ అధ్యక్షుడు స్టీవెన్సన్ సతీష్ లు హాజరు కానున్నట్లు ప్రకటించారు. ఇంతటి గొప్ప కార్యంలో పాల్గొని దేవుడి కృపకు పాత్రులు కాగలరని కోరుతూ సమీపంలోని గ్రామాలకు చెందిన క్రైస్తవ సోదరీ సోదరీమణులు హాజరై సంపూర్ణంగా విజయ వంతం చేయాలని కోరారు.



# ఘనంగా ఒగ్గు డోలు శిక్షణా శిబిరం ప్రారంభం

యాలాల్ డిసెంబర్ 18 ప్రజా జ్యోతి

తెలంగాణ ప్రభుత్వం భాషా సాంస్కృతిక శాఖ మరియు శ్రీ మల్లికార్జున ఒగ్గు కళా సేవా సందీప్ సంయుక్త ఆధ్వర్యంలో ఒగ్గుడోలు శిక్షణ శిబిరం తాండూరు నియోజకవర్గ కురుబ సంఘం ప్రోత్సాహంతో బుధవారం యాలల మండల పరిధిలోని ఎన్కేపల్లి గ్రామంలో ప్రారంభమైంది. 100 మంది విద్యార్థులకు ఒగ్గుడోలిపై పూర్తి అవగాహనతో కూడిన శిక్షణను ఈ శిక్షణ శిబిరంలో అందించనున్నారు. ఈ శిక్షణ శిబిరం 20 రోజుల పాటు కొనసాగనుంది. తెలంగాణ ప్రభుత్వ భాష సాంస్కృతిక శాఖ సంచాలకులు మామిడి హరికృష్ణ సహకారంతో ఈ కార్యక్రమాన్ని నిర్వ హించనున్నారు. జనవరి 7న ఈ శిక్షణా శిబిరం ముగింపు జరగనుంది. ఈ కార్యక్రమానికి ప్రధాన శిక్షకులుగా శివకుమార్ రాఘవేందర్ మల్లేష్ వ్యవ హరించనున్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి మాట్లాడు తూ...తెలంగాణ భాష సాంస్కృతిక శాఖ ప్రాచీన కళా రూపాలను సజీవంగా ఉండే ప్రయత్నం చేయడం హర్షనీ యమన్నారు. భవిష్యత్తులో కనుమరుగు కానున్న కళారూపాలను వెలికి తీసి సజీవంగా ఉంచే విధంగా మరిన్ని శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేయాలన్నారు. గత ప్రభుత్వం ప్రాచీన కళారూపాలకు అత్యధిక ప్రాధాన్యం ఇవ్వడం జరిగిందన్నారు. కలలను కాపాడుకున్నప్పుడే భవిష్యత్తు చాలా గొప్పగా ఉంటుందన్నారు. కళ మన జీవనసరిలో ఒక భాగం అన్నారు. కలలను ముందుకు తీసుకు వెళ్తున్న శిక్షకులకు ఈ సందర్భంగా అభినందనలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి మంజుల వెంకటేశం ఎనకాపల్లి కిష్టప్ప కాసిం పూర్ బీరప్ప అగ్గనూరు కళాకారులు తదితరులుపాల్గొన్నారు



## విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలి మండల్ స్పెషల్ ఆఫీసర్ సదానందం

మోమిన్ పేట్ డిసెంబర్ 18( ప్రజా జ్యోతి )

విద్యార్థులు కేజీబీ వీ పాఠశాలకు ఇతర గ్రామాల నుంచి మన పాఠశాలలో చేర్పిస్తారు వారికి మెనూ ప్రకారం భోజనం అందించాలని మండల్ స్పెషల్ ఆఫీసర్ సదానందం సూచించారు బుధవారం మోమిన్ పెట్ మండల కేంద్రంలో కేజీ బివి పాఠశాల ను సందర్శించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హాస్టల్లో ఉండి చదువుకునే విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని అన్నారు విద్యార్థులను హాస్టల్లో ఉన్న సమస్యల గురించి విద్యార్థిని అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విజయలక్ష్మి ఎంపీ ఓ యాదగిరి ఎంఈఓ మల్లేశం హాస్టల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## మిత్రుడి కుటుంబానికి అండగా బాల్యమిత్రులు



శివ్వంపేట ప్రజాజ్యోతి డిసెంబర్ 18

ఆపదల్లో అయిన వాళ్ళు వస్తారో లేరు కానీ మిత్రులు అండగా ఉంటారని నిరూపించిన ఘటన పెద్ద గొట్టిముక్ల లో చోటు చేసుకుంది,శి వ్వంపేట మండలం పెద్ద గొట్టిముక్ల గ్రామానికి చెందిన మస్కూరి రవి అనారోగ్యంతో మరణించడం జరిగింది, మిత్రుని కుటుంబానికి అండగా ఉండాలని నగదు 25000 రూపాయలు ఆర్థిక సాయం అందించిన బాల్యమిత్రులు, శ్రీశైలం, నగేష్, నర్సింగరావు, ఆయిలయ, కృష్ణ, మహేష్, ఆంజనేయులు, శ్రీధర్, గంజి శ్రీనివాస్, మహేష్ వారు మాట్లాడుతూ బాల్యమిత్రుడు తమతో లేకపోవడం బాధాకరమని అన్నారు,మిత్రుని కుటుంబానికి అన్నివేళలా ఉండగా ఉంటామని తెలిపారు.

## విద్యార్థినిలు క్రీడల్లో రాణించాలి

**- క్రీడలతో నాయకత్వ నైపుణ్యాలను పెంపొందింపు**

**- పురపాలక చైర్మన్ ముకుంద అశోక్ కుమార్, పరిగి ఎస్సై సంతోష్ కుమార్**



పరిగి, డిసెంబర్ 18 (ప్రజాజ్యోతి):

పరిగి పట్టణ కేంద్రంలోని మహాత్మ జ్యోతిరావు పూలే బాలికల రెసిడెన్షియల్ పాఠశాలలో క్రీడోత్సవాల సందర్భంగా పురపాలక చైర్మన్ ముకుంద అశోక్ కుమార్, ఎస్సై సంతోష్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడతాయని, నాయకత్వ నైపుణ్యాలను పెంపొందించడం తోపాటు క్రమశిక్షణను నేర్పడంలో క్రీడలు సహాయపడతాయను ఇది జీవితంలోని అన్ని రంగాలలో ప్రయోజనకరంగా ఉంటుందని అన్నారు. పాఠశాల విద్యార్థినిలు క్రీడల్లో బాగా రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలోపాల్గొన్నారు, అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

## నెంబర్ ప్లేటు లేని వాహనాలపై స్పెషల్ డ్రైవ్

**- 35 వాహనాలకు జరిమానా విధించిన పోలీసులు**

పరిగి, డిసెంబర్ 18 (ప్రజాజ్యోతి):

వాహనాలకు నెంబర్ ప్లేటు లేకుండా రోడ్లపై నడిపితే ఎవరిని ఉపేక్షించబోమని పరిగి సిఐ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. పరిగి పట్టణ కేంద్రంలోని కొడంగల్ చౌరస్తాలో బుధవారం నెంబర్ ప్లేటు లేని వాహనాలపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఇందులో భాగంగా 35 వాహనాలను పట్టుకుని జరిమానా విధించారు. అదేవిధంగా మైనార్లు డ్రైవ్ చేసినా, లైసెన్సు లేకుండా రోడ్లపైకి వాహనాలు వచ్చినా అక్కడికక్కడే పట్టుకుని సీజ్ చేస్తామన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే ఎవరికైనా సరే మూడు నెలల జైలు శిక్ష తప్పదని సిఐ హెచ్చరించారు. ఈ స్పెషల్ డ్రైవ్ లో ఎస్ఐ సంతోష్ కుమార్, పోలిస్ సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తా

**- యూత్ ప్రెసిడెంట్ సుభాష్**



మూమెంట్ డిసెంబర్ 18( ప్రజా జ్యోతి )

గ్రామాలలో సమస్యలపై దృష్టి పెట్టి అభివృద్ధి పథకంలో తీసుకు వెళుతున్న శాసనసభాపతి స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఆదేశాను సారం మంచినీటి సౌకర్యం కల్పించడం జరిగిందని యూత్ ప్రెసిడెంట్ సుభాష్ పేర్కొన్నారు బుధవారం ఇబ్రా చిట్టెంపల్లి గ్రామ పంచాయతీ పల్లెగుంట తండాలో మంచినీటి సౌకర్యార్థం బోర్ వేయడం జరిగిందని తెలిపారు ఈ సందర్భంగా సుభాష్ మాట్లాడుతూ గ్రామాలలో అభివృద్ధి కోసం వికారాబాద్ జిల్లా శాసనసభాపతి స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఎల్లవేళలా సహకరిస్తారని వారి సహకారాన్ని గ్రామీణ ప్రాంత ప్రజలు వినియోగించుకోవాలని ఆయన అన్నారు అభివృద్ధి కోసం ప్రజలు అహర్నిశలు కృషి చేయాలని కోరారు గ్రామాల ప్రజలు అభివృద్ధి కోసం సమస్యల కోసం మనమంతా కలిసి స్పీకర్ సార్ కు తెలుపుకుంటే మన పనులు సునాశంగా చేకూరి కాయని వారు గుర్తు చేశారు ఎలాంటి సమస్యలైనా పరిష్కరించడానికి మన అన్న ప్రసాద్ ఉన్నారని తెలిపారు కార్యక్రమంలో గ్రామీణ ప్రాంత ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం కప్ క్రీడోత్సవాలు...పాల్గొన్న పురపాలక చైర్మన్ ముకుంద అశోక్ కుమార్



పరిగి, డిసెంబర్ 18 (ప్రజాజ్యోతి):

సీఎం కప్ క్రీడోత్సవాల సందర్భంగా పట్టణ కేంద్రంలోని మినీ స్టేడియంలో జిల్లాస్థాయి క్రీడాత్సవాలు నిర్వహించారు. ఈ కార్య క్రమంలో పురపాలక చైర్మన్, ముకుంద అశోక్ కుమార్ పాల్గొని క్రీడా కారులకు ప్రోత్సహించారు. క్రీడలలో రాణించి తమ తల్లిదండ్రుల తో పాటు, పాఠశాల అలాగే పట్టణానికి పేరు ప్రఖ్యాతలు పొందాలని అన్నారు. ఈ కార్య క్రమంలో పురపాలక కమిషనర్ వెంకటయ్య, ఎంఈఓ గోపాల్, కౌన్సిలర్స్ మీర్ తాహేర్ అలి, అధ్యాపక బృందం విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వివాహానికి హాజరైన BRS పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్

మోమిన్ పేట్ డిసెంబర్ 18 (ప్రజా జ్యోతి )

ఈ కార్యక్రమంలో మర్పల్లి మండల BRS పార్టీ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, దారూర్ మండల BRS పార్టీ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, వికారాబాద్ పట్టణ BRS పార్టీ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, సీనియర్ నాయకులు బంటు రమేష్, వేణుగోపాల్ రెడ్డి, మేక చంద్రశేఖర్ రెడ్డి, కౌన్సిలర్ గోపాల్, మాజీ మార్కెట్ చైర్మన్ సంతోష్, నాయకులు రమేష్, ఘాయాజ్, గఫ్ఫార్, అశోక్, మహిపాల్ రెడ్డి, సోషల్ మీడియా అధ్యక్షులు అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# బషీరాబాద్ పోలీస్ స్టేషన్ సందర్శించిన జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి








బషీరాబాద్ డిసెంబర్ 18 ప్రజా జ్యోతి

నేరాలు జరిగిన తర్వాత స్పందించే కంటే ముందస్తు సమాచారం తెలుసుకొని నేరం జరగకుండా తగు చర్యలు తీసుకుంటే సమాజానికి ఎంతో సేవ చేసిన వారవుతామని వికారాబాద్ జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి అన్నారు. బుధవారం రోజు బషీరాబాద్ పోలీస్ స్టేషన్ ని సందర్శించిన సందర్భంగా తాండూర్ డి.ఎస్.పి బాలకృష్ణారెడ్డి, తాండూర్ గ్రామీణ సిఐ నగేష్, బషీరాబాద్ ఎస్ఐ పి శంకర్ ఘనంగా స్వాగతం పలికి ఎస్పీకి పుష్పగుచ్ఛం అందించడం జరిగింది. అనంతరం పోలీసులు సిబ్బంది ఎస్పీకి గౌరవ వందనం సమర్పించారు. పోలీస్ స్టేషన్ ముందు మొక్కను నాటారు. పోలీస్ స్టేషన్ సందర్శించి, పలు రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంలో జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి మీడియాతో మాట్లాడుతూ గత సంవత్సరం నుంచి ఈ సంవత్సరం పోలిస్తే మర్డర్ కేసుల అంతగా లేవు ఒక విధంగా చూసుకుంటే మంచి పరిణామాలే ఉన్నాయని పేర్కొన్నారు, మిస్సింగ్ కేసులు, ఆత్మహత్యలు, అను మానస్పద మరణాలు, మర్డర్ కేసులు గాని ఇతర కేసులు అంత పెద్దగా లేవని సంతృప్తి వ్యక్తం చేశారు. బషీరాబాద్ కర్ణాటక బాడర్ లో ఉంది అక్కడక్కడ బార్డర్ సమస్యతో ఉంది కాబట్టి దానిపైన కూడా దృష్టి పెడుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రైనింగ్ ఎస్సై, ఏఎస్ఐ, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# దొంగతనం కేసులో పాత నేరస్తుడి అరెస్టు

**-టెంట్ హౌస్ సామాగ్రి స్వాధీనం**

**-వివరాలు వెల్లడించిన ఎస్సై విఠల్ రెడ్డి**

తాండూర్ డిసెంబర్ 18 ప్రజా జ్యోతి :



తాండూరు మండలం అల్లాపూర్ గ్రామ శివారులో జరిగిన దొంగతనం కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న షాదుల్లా అనే వ్యక్తిని బుధవారం రోజు కరన్ కోట్ పోలీసులు అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. ఎస్సై విఠల్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం పలు దొంగతనాల కేసులో నిందితుడిగా ఉన్న షాదుల్లా అల్లపూర్ గ్రామ శివారులో జరిగిన మోటార్ల రిపేర్ దుకాణంలో జరిగిన దొంగతనం కేసులో నేరస్తులుగా ఉన్న ఆరుగురు వ్యక్తులపై క్రైమ్ నెంబర్ 217/2024 అలాగే యు/ఎస్ 331(4),305 బిఎన్ఎస్ వంటి పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేశామని చెప్పారు. ఇట్టి నేరస్తులలో ఇద్దరినీ అరెస్ట్ చేసి జైలుకు పంపించగా మరో నలుగురి కోసం గాలింపు చర్యలు చేపట్టామని ఎస్సై విఠల్ రెడ్డి వెల్లడించారు. అందులో నేరస్తుడిగా ఉన్న మహారాష్ట్ర నాందేడ్ కు చెందిన షాదుల్లా అనే నేరస్తుడిని అదుపులోకి తీసుకొని విచారించగా మూడు నెలల క్రితం సెప్టెంబర్ 24న శంకర్పల్లి మండలం పర్వేద గ్రామ సమీపంలోని ఓ టెంట్ హౌస్ లో ఆరుగురు నేరస్తులలో ఫిరోజ్, షాదుల్లా, ఖయ్యూం,అక్తర్, జబ్బు, సాబేర్ లు కలిసి దుకాణంలోకి చొరబడి దొంగతనం చేశారని అందులో లభించిన దేగులు వంట సామాగ్రిని దొంగిలించామని నేరస్తుడు అంగీకరించాడని ఎస్ఐ వివరించారు. అదేవిధంగా తాండూరు మండలం అల్లాపూర్ గ్రామ శివారులోని పంపుసెట్ల రిపేర్ దుకాణంలో సెప్టెంబర్ 29న జరిగిన దొంగతనం కేసులో కూడా పైన తెలిపిన ఆరుగురు నేరస్తులమే ఉన్నట్లు అదుపులోకి తీసుకున్న షాదుల్లా అనే వ్యక్తి ఒప్పుకున్నట్లు చెప్పారు. ఇట్టి నేరస్థుడు ఇచ్చిన సమాచారం ప్రకారం టెంట్ హౌస్ లో దొంగిలించిన డేగులు వంట సామాగ్రిని స్వాధీనం చేసుకుని సీజ్ చేసినట్లు చెప్పారు. ఇదిలా ఉండగా మరికొందరు నేరస్థుల కోసం గాలింపు చర్యలు చేపట్టామని వివరించారు.

# ఘనంగా యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ శ్రీహరి జన్మదిన వేడుకలు

**- శుభాకాంక్షలు తెలియజేసిన మార్కెట్ కమిటీ చైర్మన్ మాధవరెడ్డి**

**- సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్**

బషీరాబాద్ డిసెంబర్ 18 ప్రజాజ్యోతి



బషీరాబాద్ మండల్ యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ మైల్వార్ గ్రామానికి చెందిన శ్రీహరి జన్మదిన వేడుకలు బుధవారం రోజు మార్కెట్ కమిటీ చైర్మన్ మాధవరెడ్డి సొసైటీ వైస్ అజయ్ ప్రసాద్, మార్కెట్ వైస్ చైర్మన్ చందర్ నాయక్ బషీరాబాద్ మండల్ యూత్ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ శ్రీహరి కి ఘనంగా శాలువా పూలమాలతో సన్మానించి కేక్ కట్ చేసి తినిపించి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో బషీరాబాద్ మండల్ కురువ సంఘం ఉపాధ్యక్షుడు మాణిక్ రావు కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు ఆర్ఎంపీ డాక్టర్ నర్సింహులు సతీష్ తదితరులు పాల్గొన్నారు

# పార్లమెంటు సాక్షిగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ని అవమానపరిచిన కేంద్ర హోం మంత్రి అమిత్ షా

**– అంబేద్కర్ విజ్ఞాన వేదిక వికారాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి మంచనపల్లి శ్రీనివాస్**

**పరిగి, డిసెంబర్ 18 (ప్రజాజ్యోతి):**

భారత దేశంలో ఎన్నో వేల సంవత్సరాల నుండి వివక్షతకు గురవుతున్నటువంటి అన్ని కులాలు, మతాలతో పాటు మహిళలకు రాజ్యాంగ రచన ద్వారా హక్కులను అందించిన మహనీయులు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని అంబేద్కర్ విజ్ఞాన వేదిక వికారాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి మంచనపల్లి శ్రీనివాస్ అన్నారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పైన మరొకసారి తన వైఖరిని వెళ్ళగక్కిన బిజెపి పార్టీ కేంద్ర మంత్రి అమిత్ షా పార్లమెంటు సాక్షిగా చేసిన వాక్యాలను తప్పు పట్టారు. రాజ్యాంగబద్ధ పదవిలో ఉండి రాజ్యాంగం కోసం తన సర్వస్వం రాజ్య ప్రజల కోసం త్యాగం చేసిన మహనీయునికి 100 సార్లు స్మరించిన తప్పులేదని బుధవారం ఒక పత్రిక ప్రకటనలో మంచనపల్లి శ్రీనివాస్ పేర్కొన్నారు. మనువాద పార్టీలకు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అంటే ముందు నుంచే చిన్నచూపు ఇట్టి విషయాన్ని ఇప్పుడు ఇంత టెక్నాలజీని ఉన్న సమయంలో కూడా మీరు మళ్లీ మనువాదం వైపు ఈ ప్రజలను మళ్లించడం అనేది ప్రజలు గ్రహిస్తున్నారని అన్నారు. అమిత్ షా చేసిన వాక్యాలు రాజ్యాంగబద్ధంగా లేవని అదే విధంగా నేటి సమాజంలో విద్యార్థులకు యువతకు మీరు దేవుణ్ణి స్మరిస్తే స్వర్గం ఉంటుందని చెప్పడం విద్యార్థులను మూఢత్వం వైపు మళ్లించడం అవుతుందని అన్నారు. విద్యార్థులను ఇంత టెక్నాలజీ ఉన్న సమయంలో విద్యార్థులను సైన్స్ వైపు మళ్లించే ప్రయత్నం చేయాలి తప్ప మళ్లీ కొన్ని వేల సంవత్సరాలు వెనుకకు తీసుకుపోయే ప్రయత్నం మీకు తగదని మీరు చెప్పినటువంటి స్వర్గం ఎక్కడున్నదో మీరు ప్రజలకు యువతకు పార్లమెంటు సాక్షిగా చెప్పాలని, మీకు వచ్చినటువంటి ఈ అవకాశం కేంద్ర హోం శాఖ మంత్రి పదవి కూడా డాక్టర్ బాబాసాహెబ్ రాజ్యాంగం ప్రకారం మీకు వచ్చిందని విషయం గుర్తుంచు కోవాలని మంచన పల్లి శ్రీనివాస్ అన్నారు. అదే విధంగా విభిన్న మతాలు, విభిన్న కులాలు, భిన్నత్వం లో ఏకత్వం, ప్రతి అంశం రాజ్యాం గంలో పెట్టి రాజ్యాంగం ప్రకారం రాష్ట్ర హక్కులు నేడు భారతదేశంలో ఉన్నటువంటి ప్రతి సమస్యకు పరిష్కారం మార్గం రాజ్యాంగం మాత్రమే అన్న అంశం మీకు తెలవదా అని ప్రశ్నించారు. గతవేల సంవత్సరాల నుండి దేవుడి పేరుతో మన ధర్మ శాస్త్రం ప్రకారం కొన్ని సామాజిక వర్గాలను గుడికి బడికి దూరంగా చేసినటువంటి సమాజం నుండి అందరూ చదువుకోవాలి అందరూ ఎదగాలి అందరూ చదువుకున్నప్పుడే ఈ దేశం అభివృద్ధి చెందుతుందని, విద్యను స్త్రీ, పురుషులు సమానంగా ప్రతి ఒక్కరికి అందించేందుకు కృషి చేసినటువంటి మహనీయులు మహాత్మ జ్యోతిబాపూలే అంబేద్కర్, ఈ మహనీయుల అడుగుజాడలలో ప్రతి ఒక్కరు విద్యను అభ్యసించారు అనే అంశం ఎప్పటికీ ఈ సమాజానికి గుర్తుంటుందని అన్నారు. దేవుడు అనేది నమ్మకం రాజ్యాంగం అనేది సైన్స్ గా, అదేవిధంగా దేవుడితో రాజకీయం చేయొద్దని ఆరోజే డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ స్పష్టంగా చెప్పడం జరిగిందని, ఇప్పటికైనా రాజకీయ పార్టీలు గ్రహించి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ యొక్క రాజ్యాంగానికి లోబడి పాలన చేయాలని హితవు పలికారు. ప్రతి ఒక్కరూ రాజ్యాంగబద్ధంగా వారి హక్కుల కోసం వారి విధుల కోసం రాజ్యాంగాన్ని మాత్రమే ప్రామాణికంగా చేసుకొని జీవించాలని మంచనపల్లి శ్రీనివాస్ తెలిపారు.



# సురంగల్ గ్రామంలో భక్తిశ్రద్ధలతో అయ్యప్ప స్వామి మహా పడిపూజ

**మొయినాబాద్ డిసెంబర్ 17 (ప్రజా జ్యోతి)**

మొయినాబాద్ మండల పరిధిలోని సురంగల్ గ్రామానికి చెందిన కొత్తపల్లి సరిత వెంకటరెడ్డి మరియు కొత్తపల్లి రోహిత్ రెడ్డి లు అయ్యప్ప మహా పడిపూజ ఏర్పాటు చేశారు. అయ్యప్ప పడిపూజను బిక్షపతి గురుస్వామి ఆధ్వర్యంలో నిర్వహించారు. అయ్యప్ప భక్తులు వివిధ గ్రామాల నుంచి పెద్ద ఎత్తున తరలివచ్చారు.అయ్యప్ప భక్తి పాటలతో గ్రామం అంతా మారు మోగింది. అయ్యప్ప భక్తి పాటలు అందరిని ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో గురు స్వాములు హౌసుల శేఖర్ చారి, నాయకులు గడ్డం వెంకట్ రెడ్డి నిర్దుల మహేందర్ రెడ్డి, ఈగ రవీందర్ రెడ్డి, నిర్దుల కృష్ణారెడ్డి, గుమ్మల సీతారాం రెడ్డి, యాలాల గౌతంరెడ్డి, కొత్తపల్లి విక్రం రెడ్డి, యాదగిరి యాదవ్, యాదగిరి చారి,యాలాల మాధవరెడ్డి బొర్రా జగన్, జగన్తదితరులు పాల్గొన్నారు



# క్రీడలు వ్యాయామంతో పాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి



**అబ్దుల్లాపూర్ మెట్టు డిసెంబర్ 18( ప్రజా జ్యోతి)**

హయత్ నగర్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ పి.నాగరాజు గౌడ్ ముఖ్యఅతిథిగా విచ్చేసి కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన విద్యార్థులతో మమేకమై మాట్లాడుతూ విద్యార్థి దశలో ప్రతి విద్యార్థికి చదువుతోపాటు క్రీడల్లోనూ తమ సత్తా చాటాలని,నేడు ఎందరో క్రీడారంగంలో రాణిస్తూ జాతీయ అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకుంటున్నారన్నారు. రోజుల్లో కొంత సమయాన్ని క్రీడలకు కేటాయించి క్రీడల్లో నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలన్నారు. వచ్చిన అవకాశాలను అందిపుచ్చుకుంటూ ఇతరులకు ఆదర్శంగా నిలవాలని సూచించారు. క్రీడల ప్రాముఖ్యత గురించి గురువు మాదిరి మంచి విషయాలను వివరించిన ఇన్స్పెక్టర్ నాగరాజు గౌడ్ కు విద్యార్థులు కృతజ్ఞతలు తెలియజేశారు.

# శ్రీ చైతన్య కాలేజ్ లో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

**కుత్బుల్లాపూర్,డిసెంబర్18 (ప్రజా జ్యోతి):**



కుత్బుల్లాపూర్ నియోజక వర్గం లోని ప్రగతినగర్ లో ఉన్న శ్రీ చైతన్య కాలేజ్ బాయ్స్ క్యాంపస్ లో సెమీ క్రిస్మస్ వేడుకలు స్టూడెంట్స్ ఘనంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా సి.హెచ్.ప్రభాకర్ రావు స్టూడెంట్ కౌన్సిలర్ మాట్లాడుతూ..దేవుడు మానవుడిగా ప్రేమతో మనదగ్గరికి వచ్చాడు.మనము నశించి పోకుండా రక్షించడానికి వచ్చాడు.ఇదే క్రిస్మస్ ముఖ్య సందేశం అని అన్నారు.స్టూడెంట్స్ నుద్దేశించి చక్కగా చదువుకొని ,చెడు వ్యసనాలకు దూరంగా ఉండి మీ పేరెంట్స్ యొక్క పేరును,కాలేజ్ యొక్క పేరుని నిలబెట్టాలని మీరు కూడా మంచి గొప్ప వ్యక్తులు కావాలని ఈ సందర్భంగా కోరుకుంటున్నాను అని అన్నారు.కాలేజ్ ప్రిన్సిపాల్ యం.శ్రీనివాస్ రావు చేతుల మీదుగా కేక్ కట్ చేసి హ్యాపీ హ్యాపీ క్రిస్మస్, మేరీ మేరీ క్రిస్మస్ అంటూ ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమం లో వైస్ ప్రిన్సిపాల్ కిషోర్,మహేష్, వెంకటేశ్వర్లు,సత్యనారాయణ,మల్లయ్య,ప్రవీణ్,మురళీ,ప్రభాకర్ సాఫ్ట్వేర్ ఇంజనీర్,సురేందర్ జే. యన్. టీ. యు స్టూడెంట్,నాగేశ్వర్ రావు స్టూడెంట్స్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలి

**-తాండూర్ తహసీల్దార్ తారసింగ్**



**తాండూరు డిసెంబర్ 18(ప్రజా జ్యోతి :**

విద్యాశాఖ సూచించిన మెనూ ప్రకారం విద్యార్థులకు ప్రతిరోజు మధ్యాహ్నం భోజనానికి సిద్ధం చేయాలని మధ్యాహ్నం భోజన నిర్వాకులకు సూచించారు.బుధవారం రోజు తాండూరు మండలం గోనూర్ ప్రాథమిక పాఠశాలను సందర్శించిన తహసిల్దార్ తార సింగ్ విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. అలాగే ప్రతీరోజు కూడ మధ్యాహ్నం భోజనాన్ని రుచిగా నాణ్యత ఉండే విధంగా సిద్ధం చేయాలని సూచించారు. భోజనం సిద్ధం చేయడంలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. అదేవిధంగా వంటగది ప్రాంతంలో శుభ్రంగా ఉంచాలని సూచించారు.

# ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం



**(ప్రజాజ్యోతి డిసెంబర్18/తలకొండపల్లి)**

ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలంలోని,తలకొండపల్లి గ్రామానికి చెందిన కమ్మరి రాములు మంగళవారం మృతి చెందారు ఈ విషయాన్ని తలకొండపల్లి బిఆర్ఎస్ పార్టీ నాయకుల ద్వారా తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర బిఆర్ఎస్ పార్టీ నాయకుడు మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ తన ఉప్పల చారిటబుల్ ట్రస్టు ద్వారా బాధిత కుటుంబానికి 3000, వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సింగల్ విండో డైరెక్టర్ కటికల శేఖర్ యాదవ్, వెంకటయ్య, పాండు నాయక్, కోటీశ్వ, రవి, నాగరాజు, రవిడాక్టర్, తదితరులు పాల్గొన్నారు.

# హయత్ నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల అతిథి అధ్యాపక నియామకానికి దరఖాస్తుల ఆహ్వానం

**అబ్దుల్లాపూర్ మెట్టు డిసెంబర్ 18( ప్రజా జ్యోతి )**

హయత్ నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అతిథి అధ్యాపక నియామకానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని, దరఖాస్తు చేసు కోవడానికి సంబంధిత పీజీ సబ్జెక్టులో 55 శాతం మార్కులు కలిగి ఉండాలని, నెట్, సెట్, పి.హెచ్.డి అర్హత కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వబడుతుందని, ఆసక్తి కలిగిన అభ్యర్థులు తమ దరఖాస్తులను ఈనెల 21 లోపు తగిన ధ్రువపత్రాలను జత చేర్చి హయత్ నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.సురేష్ బాబు ఒక ప్రకటనలో తెలిపారు.

# సిపిఐ పార్టీ శతాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించండి

**- సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రామస్వామి**

**- సిపిఐ పార్టీ 100 వసంతాల పోస్టర్ ఆవిష్కరణ**



**చేవెళ్ల డిసెంబర్ 18(ప్రజా జ్యోతి):**

సిపిఐ పార్టీ శతాబ్ది ఉత్సవాలను వాడ ఘనంగా నిర్వహించాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామస్వామి పిలుపునిచ్చారు. చేవెళ్ల మండల కేంద్రంలో ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో మండల పార్టీ కార్యదర్శి ఎం సత్తి రెడ్డి అధ్యక్షతన పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమానికి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కే రామస్వామి పాల్గొని నాయకులతో కలిసి పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...దసిపిఐ పార్టీ డిసెంబర్ 26,1925 లో ఏర్పడి 99 సంవత్సరాలు పూర్తి చేసుకుని 100వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా వాడ వాడలా గ్రామ గ్రామాన సిపిఐ శతాబ్ది వారోత్సవాలను ఘనంగా నిర్వహించి సిపిఐ పార్టీ యొక్క ఘనతను ప్రజలకు తెలియ చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎఫ్ఐడబ్ల్యు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్ల మంజుల, గీత పని వాళ్ల సంఘం మండల కార్యదర్శి కృష్ణ గౌడ్, ఏఐటియూసి మండల అధ్యక్షుడు శివ, యాదగిరి, శ్రీకాంత్ మురళి, తదితరులు పాల్గొన్నారు.

# 50 మంది పిల్లలకు చలి దుప్పట్లు పంచండం



**డిసెంబర్ 18(ప్రజా జ్యోతి):**

ఈ రోజు శ్రీ షిర్డీ సాయి సేవా సొసైటీ ఫౌండర్ అధ్యక్షులు అయిన దెబ్బడి అశోక్ గారి సారథ్యంలో స్థానిక నేతాజీ సుభాష్ చంద్రబోస్ అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్ లో గల 50 మంది పిల్లలకు చలి దుప్పట్లు పంచండం, అక్కడున్న %శీజూవఅ% కిటికీలకు ఫైబర్ చద్దర్ తో ఫ్రేం తయారు చేసి చలి గాలి పోకుండా ప్యాక్ చేయడం జరిగినది. అక్కడున్న సమస్య ముఖ్యంగా నీటి సమస్య ఇక్కడ దాదాపుగా 25 రోజుల నుండి నీరు లేక ఇక్కడున్న పిల్లలు ఇబ్బందులు పడుచున్నారు దానికి కూడా కొంత డబ్బులు ఖర్చు చేసి నీటి వసతిని కల్పిస్తామని చెప్పడం జరిగినది . ఈ కార్య క్రమములో సొసైటీ ఉపాధ్యక్షులు నాలం అనిల్ కుమార్ , ఈ సొసైటీ అధికార ప్రతినిధి సురేష్ భాస్కర్ వార్ మరియు సంస్థ మేనేజర్ పసుపుల రాజు, ఆ స్కూల్ సెక్టోరల్ అధికారి శ్రీకాంత్ గారు , అక్కడి స్పెషల్ ఆఫీసర్ అయిన ప్రశాంత్ రెడ్డి లు పాల్గొన్న వారి లో ఉన్నారు.

## బైకును ఢీ కొట్టిన ఆటో.. తీవ్ర గాయాలు

**యాచారం, డిసెంబర్ 18 (ప్రజాజ్యోతి):**

నిత్యం ఎక్కడో ఓ చోట ప్రమాదవశాత్తు జరుగుతున్న రోడ్డు ప్రమాదాలతో వ్యక్తులు క్షతగాత్రులు అవుతున్నారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు చౌదర్పల్లి కి చెందిన సొల్లేటి నాగరాజు (33) బుధవారం తన ద్విచక్ర వాహనం (బిఆర్ నెం ఏపీ 22 ఎజె 7928) పై చౌదర్పల్లి నుంచి యాచారం వెళుతున్నాడు. యాచారం సమీపంలోకి చేరుకోగానే వెనక నుండి వచ్చిన ఆటో (బిఆర్ నెం ఏపీ 3 వై 9904) నాగరాజు బైకును ఢీకొంది. దీంతో నాగరాజుకు, అతని అత్తమ్మ ఐలమ్మకు తీవ్ర రక్త గాయాలయ్యాయి. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు పేర్కొన్నారు.

# నిధులు కేటాయించకపోతే ఎల్బీనగర్ జోనల్ కార్యాలయాన్ని ముట్టడిస్తాం

**-హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి**

**అబ్దుల్లాపూర్ మెట్టు డిసెంబర్ 18( ప్రజా జ్యోతి)**




ఎల్.బి.నగర్ నియోజకవర్గ బిజెపి కార్పొరేటర్లు తమ డివిజన్ ల అభివృద్ధికీ సరిపడా నిధులు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ ఎల్.బి.నగర్ జోనల్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేయడం జరిగినది. నిధుల కేటాయింపులో బీజేపీ కార్పొరేటర్లు ఉన్నటువంటి డివిజన్ లకు అన్యాయం జరుగుతుందని,ఎల్.బి.నగర్ జోనల్ కమీషనర్ హేమంత కేశవ్ పాటిల్ కు బీజేపీ కార్పొరేటర్లు వివరించారు.ఈ సందర్భంగా హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి మాట్లాడుతూ హయత్ నగర్ డివిజన్ నగర శివారులో ఉండడంవల్ల కాలక్రమేనా అనేకమైన నూతన కాలనీలు ఏర్పడుతున్నాయని, కనీస మౌలిక వసతులు లేక ప్రజలు చాలా అవస్థలు పడుతున్నారన్నారు.ఎల్.బి.నగర్ ప్రజల నుండి ఇళ్ల నిర్మాణ పర్మిషనలా పేరుతో కోట్ల కొద్దీ సొమ్మును తీసుకుంటున్న జిహెచ్ఎంసి నిధుల కేటాయింపులో మాత్రం అన్యాయం చేస్తుందని,ఏటా జిహెచ్ఎంసి ఎల్.బి.నగర్ ప్రజల నుండి తీసుకుంటున్న డబ్బులను తీసుకెళ్లి ఓల్డ్ సిటీ అభివృద్ధికి ఖర్చు చేస్తుందని ఆరోపించారు. అధికారుల మధ్య సమన్వయం లేకపోవడంతో చాలా వరకు భూగర్భ డ్రైనేజ్ వరద నీటి కాలువ, సీసీ రోడ్ల నిర్మాణ పనులు ఎక్కడికి అక్కడ నిలిచిపోవడం జరిగిందని,అధికారులకి నూతన స్ట్రీట్స్ లైట్స్ కోసం వినతిపత్రలు ఇచ్చి దాదాపు సంవత్సరకాలం గడుస్తున్నప్పటికీ ఇంతవరకు ఒక్క నూతన స్ట్రీట్ లైట్ కూడా ఇవ్వలేదని,ప్రస్తుతం ఉన్న స్ట్రీట్ లైట్స్ టెక్నీషియన్స్ కు వేతనాలు సరైన సమయంలో చెల్లించకపోవడంతో వారు విధులు కూడా నిర్వహించడం లేదన్నారు.డివిజన్లలో శానిటేషన్ సమస్యలు రోజురోజుకు పెరుగుతున్నాయని,రాంకీ సిబ్బంది చెత్తాచెదారాన్ని వెంటనే తొలగించుకపోవడంతో దుర్వాసనతో ప్రజలు అనారోగ్య బారిన పడుతున్నారని వారు తెలిపారు.కావున తక్షణమే జిహెచ్ఎంసి కమీషనర్ దృష్టికి తీసుకువెళ్లి రెండు మూడు రోజుల్లో నియోజకవర్గానికి నిధుల కేటాయింపు పై స్పష్టత ఇవ్వాలని, లేదంటే తమ పార్టీ శ్రేణులతో కలిసి జోనల్ కార్యాలయాని ముట్టడించడం జరుగుతుందని వారు తెలిపారు.ఈ కార్యక్రమం లో రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షులు సామ రంగారెడ్డి,బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి,నాగోల్ డివిజన్ కార్పొరేటర్ చింతల అరుణా సురేందర్ యాదవ్, సరూర్నగర్ డివిజన్ కార్పొరేటర్ ఆకుల శ్రీవాణి, చంపపేట్ డివిజన్ కార్పొరేటర్ వంగ మధుసూదన్ రెడ్డి, మనసురాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొప్పుల నరసింహారెడ్డి,చైతన్యపురి డివిజన్ కార్పొరేటర్ రంగ నరసింహా గుప్తా,కొత్తపేట డివిజన్ కార్పొరేటర్ నాయికోటి పవన్ కుమార్, గడ్డిఅన్నారం డివిజన్ కార్పొరేటర్ బద్దం ప్రేమ మహేశ్వర్ రెడ్డి,మల్కాజ్గిరి పార్లిమెంట్ జాయింట్ కన్వీనర్ బండారి భాస్కర్,బీజేపీ సీనియర్ నాయకులు గంగాని శ్రీను,బీజేపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రార్థన మందిరాలలో సీసీటీవీలు తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలి..

**-ఒక సీసీ కెమెరా వంద మంది పోలీస్ సిబ్బందితో సమానం...**

**-బాలానగర్ సీఐ నర్సింహా రాజు**

**బాలానగర్, డిసెంబర్ 18 (ప్రజా జ్యోతి) :**



నేరాల నియంత్రణలో సీసీటీవీలు కీలకంగా వ్యవహరిస్తాయని బాలానగర్ సీఐ నర్సింహా రాజు పేర్కొన్నారు. బుధవారం బాలానగర్ డివిజన్ పరిధిలోని 120 డివిజన్ పాస్టర్స్ ఫెలోషిప్ సభ్యులతో సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో బాలానగర్ పరధిలోని 14 చర్చ్ పాస్టర్స్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఐ నర్సింహా రాజు మాట్లాడుతూ సమాజ భద్రతలో భాగంగా ప్రతి చర్చ్ వారు సీసీటీవీలు ఏర్పాటు చేసుకోవాలని కోరారు. ఇందుకొరకు కావలసిని సాంకేతిక సహకారం అందిస్తామన్నారు. నేర నియంత్రణలో సీసీటీవీలు కీలక పాత్ర పోషిస్తాయని ఈ సందర్భంగా అన్నారు. ఒక సీసీ కెమెరా వంద మంది పోలీస్ సిబ్బందితో సమానమని, సీసీ కెమెరాల ఏర్పాటుతో దొంగతనాలు, అల్లర్లు, గొడవలు ఇతర నేరాలు సులువుగా నియంత్రించ వచ్చున్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని చర్చ్ ప్రతినిధులు ముందుకు రావాలని, విధిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గ క్రిస్టియన్ మైనారిటీస్ ప్రధానకార్యదర్శి ఎన్.వి. రత్నం, బాలానగర్ పాస్టర్ ఫెలోషిప్ అధ్యక్షుడు స్వామి, పాస్టర్లు బి. శాంసన్, ఓఎంకే రాజు, జెర్రమయ్య, కె. ప్రసాద్, కె. రాజు, కృప రావు, సుందర్, సందీప్, అలెక్స్, జయప్రసాద్, ఏం. రాజు, విజయరాజు, వై.జి. కిషోర్ ఇతరులు పాల్గొన్నారు.

# ఆటో కార్మికులకు బిఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుంది...

**- ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు...**

**కూకట్ పల్లి, డిసెంబర్ 18 (ప్రజా జ్యోతి) :**



బిఆర్ఎస్ పార్టీ ఆటో కార్మికులకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. ఆటో కార్మికులు పట్ల రేవంత్ రెడ్డి సర్కార్ తీసుకున్న వ్యతిరేక నిర్ణయాల వల్ల మా ఉపాధికి గండిపడుతుందని తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా వారికి మద్దతు తెలుపుతూ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ఎమ్మెల్సీ నవీన్ కుమార్ కూకట్ పల్లి లోని ఆటో కార్మికులును కలిసి బిఆర్ఎస్ పార్టీ ఎప్పుడు మీకు అండగా ఉంటుందని సమస్యలపై కచ్చితంగా పోరాడుతామని వారికి హామీ ఇచ్చారు.

# 75 ఏళ్ళ పాటు కష్టపడి కాంగ్రెస్ పార్టీ దేశ ప్రతిష్టను పెంచింది

**-ఆదానీపై అమెరికా లో కేసులు నమోదైతే ప్రధాని మోడీ ఎందుకు మౌనంగా ఉన్నారు...**

**-ఆదానీ, ప్రధాని బంధం దేశం మొత్తానికి తెలుసు...**

**-దేశ సంపదను అదానీకి దోచిపెడుతున్నారు....**

**- టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం...**

**కూకట్ పల్లి, డిసెంబర్ 18 (ప్రజా జ్యోతి) :**



దేశ ప్రతిష్టను దెబ్బతీసేలా గౌతమ్ అదాని ఆర్థిక అవకతవకలు, అవినీతి ఆరోపణలు, మణిపూర్ లో అల్లర్లపై మోడీ నిర్లక్ష్య వైఖరికి నిరసనగా ఏఐసీసీ పిలుపుమేరకు టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఛలో రాజ్ భవన్ కార్యక్రమంలో భాగంగా నెక్లెస్ రోడ్లోని ఇందిరా గాంధీ విగ్రహం వద్ద కూకట్ పల్లి నియోజకవర్గ ఇంచార్జి బండి రమేష్, టీపీసీసీ అధికార ప్రతినిధి డా.సత్యం శ్రీరంగం, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు నిరసన వ్యక్తం చేసి రాజ్ భవన్ వరకు నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ అవినీతి ద్వారా దేశ ఆస్తులని ఆదానీ కొల్లగొట్టారని, ఆయనను వెంటనే అరెస్టు చేసి విచారిస్తే విషయాలన్నీ బయటపడతాయని, కానీ, భారత్ లో అరెస్ట్ కాదని ఆయనపై విచారణ జరగదని ఎందుకంటే ఆయన్ని మోడీ కాపాడుతున్నాడని అన్నారు. ఆదానీపై అమెరికా లో కేసులు నమోదైతే ప్రధాని మోడీ ఎందుకు మౌనంగా ఉన్నారని ప్రశ్నించారు. ఆయన మౌనం వీడకపోతే ఉద్యమం తీవ్రతరం చేస్తామన్నారు. 75 ఏళ్ళ పాటు కష్టపడి కాంగ్రెస్ పార్టీ దేశ ప్రతిష్టను పెంచిందని అన్నారు. కానీ ఆదానీ ప్రధాని ఇద్దరూ కలిసి దేశం పరువు తీశారని మండిపడ్డారు. వ్యాపారం చేసేందుకు ఆదానీ లంచాలు ఇచ్చారని అమెరికా సంస్థలు తేల్చాయని చెప్పారు. అసలు ఆదానీని కాపాడడానికి ఎవరు ప్రయత్నిస్తున్నారో ముందు ఆ విషయం తేలాలని అన్నారు. అదానీ గ్రూప్ కంపెనీల కార్యకలాపాలు, విదేశాల్లో పెట్టుబడులపై జాయింట్ పార్లమెంట్ కమిటీ (జెపీసీ) తో విచారణ జరిపించాలని, పారిశ్రామిక రంగంలో ఇలాంటి అనైతిక బంధాలకు, విధానాలకు కాంగ్రెస్ పార్టీ మొదటి నుంచీ వ్యతిరేకమన్నారు. పీఎం మోదీ, అదానీ బంధం దేశం మొత్తానికి తెలుసని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు, మహిళా డివిజన్ అధ్యక్షురాళ్లు, మహిళలు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మద్యం సేవించిన మందుబాబులు మహిళలను అసభ్య పదజాలంతో దూషిస్తున్నారు

**-నివాస స్థలాల మధ్య బహిరంగ మూత్ర విసర్జన చేస్తున్న మందుబాబులు...**

**-నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న శ్రీకృష్ణ వైన్స్ ను వెంటనే తొలగించాలి...**

**-ఎక్సైజ్ అధికారులు వెంటనే స్పందించకపోతే పై అధికారులకు ఫిర్యాదు చేస్తాం...**

**-నవయువక యూత్ అసోసియేషన్ సభ్యులు...**

**కూకట్ పల్లి, డిసెంబర్ 18 (ప్రజా జ్యోతి) :**



కూకట్ పల్లి నియోజకవర్గ పరిధిలోని మూసాపేట్ డివిజన్ జనతా నగర్ లో నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న శ్రీ కృష్ణ వైన్స్ (షాప్ నంబర్ :10) తొలగించాలని నవయువక యూత్ అసోసియేషన్ సభ్యులు బాలానగర్ ఎక్సైజ్ అధికారులకు ఫిర్యాదు కాపీ మరోసారి అందజేశారు. గత నెలలోనే ఫిర్యాదు చేసినప్పటికీ ఎక్సైజ్ అధికారులు మామూళ్ళ మత్తులో మునిగి నిర్వాహకులకు వంత పాడుతూ స్థానికుల ఇబ్బందులు పట్టించుకోవట్లేదని ఆరోపించారు. వైన్స్ పర్మిషన్ ఒక ఇంటి నెంబర్ మీద తీసుకొని నిబంధనలు తుంగలో తొక్కి దానికి ఆనుకుని ఉన్న నివాసయోగ్యమైన ఇంటిలో అదనంగా పర్మిట్ రూం నిర్వహిస్తున్నారని తెలిపారు. మందుబాబులు మద్యం సేవించి స్థానికంగా ఉండే మహిళలను అసభ్యకరమైన పదజాలంతో దూషించడమే కాకుండా నివాస స్థలాల వద్ద బహిరంగ మూత్రవిసర్జన చేస్తున్నారని ఆరోపించారు. దీని మీద ఎక్సైజ్ అధికారులు వెంటనే చర్యలు తీసుకోకపోతే పై అధికారులకు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు.



# పేదలకు ఇళ్ల పట్టాలు ఇవ్వాలి

**-జిల్లా ఇన్చార్జి మంత్రి శ్రీధర్ బాబుకు వినతి పత్రం ఇచ్చిన సిపిఐ నాయకులు**

**చేవెళ్ల డిసెంబర్ 18(ప్రజా జ్యోతి):**

చేవెళ్ల మండల కేంద్రంలో అబ్దుల్లాపూర్ మెట్ లో గుడిసెలు వేసుకున్న పేద ప్రజలకు ఇళ్ల పట్టాలు ఇవ్వాలని మంత్రి శ్రీధర్ బాబు కు వినతి పత్రం అందజేసి ఇతర సమస్యలను సిపిఐ నాయకులు వివరించారు. చేవెళ్ల పట్టణంలో 75 సర్వే నెంబర్ ప్రభుత్వ భూమిలో దాదాపు సంవత్సర నుంచి పేదవారు గుడిసెలు వేసుకొని నివాసం ఉంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి, సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారి, రామస్వామి, పానుగంటి పర్వతాలు జిల్లా కార్యవర్గ సభ్యులు రామకృష్ణ, మండల కార్యదర్శి సత్తిరెడ్డి, జిల్లా సమితి సభ్యుడు చందు యాదవ్ మహిళా సమాఖ్య నాయకురాలు కన్య, లక్ష్మి తదితరులు ఉన్నారు.



## ఫార్ములా-ఈ" రేస్ అంశంపై రాష్ట్ర శాసనసభలో చర్చ జరిపించాలి:

**-శాసన సభాపతికి వినతి పత్రం అందజేసిన బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు**

**కుత్బుల్లాపూర్ డిసెంబర్ 18(ప్రజా జ్యోతి )**



అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా హరీష్ రావు నేతృత్వంలో కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మరియు ఇతర బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కలిసి గత కొంతకాలంగా ఫార్ములా-ఈ రేస్ పై వస్తున్న నిరాధార ఆరోపణలపై శాసనసభలో చర్చ జరిపించాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... "ఫార్ములా - ఈ" రేస్ నిర్వహణలో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎటువంటి పొరపాట్లు చేయలేదని, నిబంధనల మేరకే "ఫార్ములా - ఈ" నిర్వాహకులకు చెల్లింపులు జరిగాయని మా నాయకులు కేటిఆర్ ఇప్పటికే స్పష్టం చేశారని, ప్రభుత్వం మాత్రం "ఫార్ములా - ఈ" రేసింగ్ వ్యవహారంలో అవినీతి జరిగిందంటూ నిరాధార ఆరోపణలు చేస్తూ కక్షపూరితంగా బిఆర్ఎస్ పార్టీపై, కేటీఆర్ బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారు. నాలుగు గోడల మధ్య కాదు నాలుగు కోట్ల మంది తెలంగాణ ప్రజలకు నిజా నిజాలు తెలియజేసేందుకు అసెంబ్లీ వేదికగా మా నాయకులు కేటీఆర్ చర్చకు సిద్ధంగా ఉన్నారని, కాబట్టి ఈ అంశాన్ని సభలో చర్చించేలా సభాపతి నిర్ణయం తీసుకోవాలి.

## క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించాలి

**కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ**



**కుత్బుల్లపూర్ డిసెంబర్ 18(ప్రజా జ్యోతి )**

కుత్బుల్లపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ చర్చి గాగిల్లాపూర్ లోని సెంట్ ఇగ్నేటస్ చర్చలో కమిటీ సభ్యుల ఆహ్వాన మేరకు ఈనెల 25వ తేదీన క్రిస్మస్ పండగ సందర్భంగా వారితో కలిసి ఏర్పాట్లను పర్యవేక్షించిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ .. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రైస్తవలు పవిత్రంగా పూజించే క్రిస్మస్ పండుగ ఘనంగా నిర్వహించాలని కమిటీ సభ్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సుధాకర్ రెడ్డి, రంజిత్ రెడ్డి, చర్చ కమిటీ సభ్యులు రాజారెడ్డి, స్లీవా రెడ్డి, అర్ల రెడ్డి, బాల్ రెడ్డి, ప్రశాంత్, ప్రణీత్, సతీష్, విజయ్, మరియు తదితరులు పాల్గొన్నారుద

## అర్చకుడు రామాచార్యులు ఆకస్మిక మరణం బాధాకరం ఐ ఎన్ టి యు.

**కుత్బుల్లాపూర్ డిసెంబర్ 18(ప్రజా జ్యోతి )**



జగద్గిరిగుట్ట శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయము ప్రధాన అర్చకుడు శ్రీ రామా చార్యులు సుదీర్ఘంగా పూజారిగా పని చేశారని భక్తులతో మమేకమై పూజలు నిర్వహించే వారినివారి ఆశిర్వాచనాల కోసం ప్రజలు ఎదురు చూసేవారని దేవాలయ అభివృద్ధిలో కూడా మంచి సలహాలు ఇచ్చేవాడని అన్నారు మరి అకాల మరణం తీరని లోటని కాంగ్రెస్ పార్టీ వారి కుటుంబానికి ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు భవిష్యత్తులో వారి కుటుంబానికి అండగా ఉంటామని కాంగ్రెస్ నాయకులు ఐ ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గూడ ఐలయ్య గౌడ్ అన్నారు ఈ సంతాప కార్యక్రమంలో శ్రద్ధాంజలి కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జనార్ధన్ నరేందర్ రెడ్డి రవీందర్ తదితరులు పాల్గొని శ్రద్ధాంజలి ఘటించారు

# సిపిఎం మండల మహాసభలను జయప్రదం చేయాలి

-మండల కార్యవర్గ సభ్యులు ఆలంపల్లి జంగయ్య

-ఈనెల 20న డిఎస్ఆర్ గార్డెన్లో మండల మహాసభలు

-ముఖ్య అతిథులుగా పాల్గొననున్న రాష్ట్ర, జిల్లా నేతలు

యాచారం, డిసెంబర్ 18 (ప్రజాజ్యోతి):



ఈనెల 20న మండల కేంద్రంలో జరగనున్న సిపిఎం మండల మహాసభలను జయప్రదం చేయాలని ఆ పార్టీ మండల కార్యవర్గ సభ్యులు ఆలంపల్లి జంగయ్య కోరారు. బుధవారం ఆయన మండల కేంద్రంలో మాట్లాడారు. మహాసభలు డిఎస్ఆర్ గార్డెన్లో జరగనున్నాయని మహాసభలకు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీ, జిల్లా కార్యదర్శి కాడిగళ్ల భాస్కర్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి మధుసూదన్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొననున్నారని పేర్కొన్నారు. మండలంలోని సిపిఎం నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో మహాసభలకు తరలిరావాలని కోరారు. ఇందిరమ్మ ఇళ్ల సర్వేను అధికారులు పారదర్శకంగా నిర్వహించి అర్హులైన పేదలందరూ ఇందిరమ్మ ఇళ్ళు లబ్ది పొందేలా చూడాలన్నారు. ప్రజా పోరాటాల సారథి సిపిఎం పార్టీ నిరంతరం పేదల పక్షాన అండగా నిలబడి వారి సంక్షేమానికి నిర్విరామంగా పోరాటాలు చేస్తుందన్నారు.

# యువకుడి ప్రాణం తీసిన ఆన్ లైన్ బెట్టింగ్

ఇబ్రహీంపట్నం,డిసెంబర్ 18 (ప్రజాజ్యోతి):



ఆన్ లైన్ బెట్టింగ్ ల కు బానిసై అప్పుల బాధతో ఓ యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఇలా ఉన్నాయి రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం తులేకాలన్ గ్రామానికి చెందిన చెనమోని శివలింగం(28) వృత్తి ఐడిఎఫ్సి బ్యాంక్ ఫైనాన్స్ లో పని చేస్తున్నాడు.శివలింగం గత కొంత కాలంగా ఆన్ లైన్ బెట్టింగ్ లకు బానిసై అప్పులు చేసి డబ్బులు పోగొట్టుకున్నాడు,దీంతో తీవ్ర మనస్తాపానికి గురై ఈ నెల 15వ తేదీన రాత్రి 11గంటల సమయంలో ఇంట్లో నుండి బయటకు వచ్చి డీజిల్ పోసుకొని నిప్పంటించుకున్నాడు.వెంటనే స్థానికులు మంటలు ఆర్పి ఉస్మానియా ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ బుధవారం ఉదయం మృతి చెందాడు.అనంతరం కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు తెలిపారు

## ఇబ్బందులతో బయటకు వెళ్లి తిరిగిరాని వ్యక్తి

యాచారం, డిసెంబర్ 18 (ప్రజాజ్యోతి):



ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతూ వెల్డింగ్ దుకాణం నుంచి బయటకు వెళ్లిన ఓ వ్యక్తి అదృశ్యమై తిరిగిరాని సంఘటన యాచారం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. బుధవారం పోలీసులు తెలిపిన వివరాల మేరకు మాల్ గ్రామానికి చెందిన కోసనాతి వెంకటరమణ తండ్రి పెద్ద బసవయ్య (45) వృత్తిరీత్యా వెల్డింగ్ చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు. అయితే వెంకటరమణ ఆర్థిక ఇబ్బందులతో ఉంటూ ఈనెల 17న తన వెల్డింగ్ దుకాణంలో పనిచేస్తూ దుకాణం నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదని పోలీసులు పేర్కొన్నారు. ఈ విషయమై అతని కుమారుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని పోలీసులు పేర్కొన్నారు.

# అంగరంగ వైభవంగా అయ్యప్ప మహా పడిపూజ







- అయ్యప్ప స్వామి నామస్మరణతో మారుమోగిన మల్కాపూర్ గ్రామం
- స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన సుబ్రహ్మణ్యం గురు స్వామి

చేవెళ్ల డిసెంబర్ 18(ప్రజా జ్యోతి):

చేవెళ్ల మండలం మల్కాపూర్ గ్రామంలో అయ్యప్ప స్వామి మహా పడిపూజను అంగరంగ వైభవంగా నిర్వహించారు. స్వామియే శరణం అయ్యప్ప శరణం అంటూ అయ్యప్ప స్వామి నామస్మరణతో బుధవారం మల్కాపూర్ గ్రామం మారుమోగింది. గ్రామానికి చెందిన చామంతి యాదగిరి ముదిరాజ్ ఆధ్వర్యంలో మహా పడిపూజ నిర్వహించగా ముఖ్యఅతిథిగా సుబ్రహ్మణ్యం గురుస్వామి పాల్గొన్నారు. మణికంఠుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.శబరిమలై సన్నిధిని తలపించేలా ప్రత్యేక అలంకరణ చేశారు.అయ్యప్ప స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. అయ్యప్ప స్వామి భక్తులు పూలు పండ్లు నూతన వస్త్రాలు నైవేద్యాన్ని సమర్పించారు. వివిధ గ్రామాల నుంచి అయ్యప్ప స్వాములు, భక్తులు అధిక సంఖ్యలో మహా పడిపూజలో పాల్గొని ఎంతో ఉత్సాహంగా పెటేతులై నృత్యం చేశారు. ఈ సందర్భంగా గురుస్వామి మాట్లాడుతూ..అయ్యప్ప మాల ధరించడం అంటే ఎన్నో జన్మ జన్మల పుణ్యఫలం అని అన్నారు.ప్రతి ఒక్కరిలో ఆధ్యాత్మిక భావన కలిగి ఉండాలని సూచించారు. అనంతరం చామంతి జంగయ్య ముదిరాజ్ యాదగిరి ముదిరాజ్ అన్న ప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల అయ్యప్ప స్వాములు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# సర్వేలో అన్ని వివరాలు నమోదు చేయాలి

- మండల ప్రత్యేక అధికారి సంధ్యారాణి

-మొబైల్ యాప్ ద్వారా ఇందిరమ్మ ఇళ్ల సర్వే పరిశీలన

- ప్రజాపాలనలో ఇందిరమ్మ ఇళ్లకై 13,768 దరఖాస్తులు

- దరఖాస్తుల ఆధారంగానే సర్వే పక్కగా నిర్వహించాలి

యాచారం, డిసెంబర్ 18 (ప్రజాజ్యోతి):



ఇందిరమ్మ ఇళ్ళ లబ్ధికోసం ప్రభుత్వంచే పొందుపరచబడిన ప్రత్యేక మొబైల్ యాప్ సర్వేను గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు క్షేత్రస్థాయిలో ముమ్మరంగా కొనసాగిస్తున్నారు. బుధవారం యాచారం గ్రామపంచాయతీలో కొనసాగిన సర్వే తీరును మండల ప్రత్యేక అధికారి సంధ్యారాణి పరిశీలించారు. ఈ సందర్భంగా సంధ్యారాణి పలు సూచనలు చేశారు. అర్హులకు ప్రభుత్వ పథకాలు అందించే దిశగా అధికారులు సమన్వయంతో పనిచేయాలని పేర్కొన్నారు. గత ఏడాది డిసెంబర్ 28 నుంచి ఈ ఏడాది జనవరి 6 వరకు నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమంలో ఇందిరమ్మ ఇళ్ల కోసం మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల నుంచి 13,768 దరఖాస్తులు వచ్చాయని పేర్కొన్నారు. ప్రజాపాలనలో స్వీకరించిన దరఖాస్తుల ఆధారంగా యాప్ ద్వారా సర్వే చేయాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల విషయంలో ప్రభుత్వం సూచించిన ప్రకారమే సర్వే నిర్వహించాలని నిబంధనల ప్రకారం ఎలాంటి ఇబ్బందులు లేకుండా సర్వే చేయాలని అన్నారు. అన్ని వివరాలను సమగ్రంగా పొందుపరచాలని ఎక్కడా నిర్లక్ష్యం వహించవద్దని సూచించారు. సర్వేలో సూపరిండెంట్ శైలజ, గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# టీపీసీసీ ఆధ్వర్యంలో చలో రాజ్ భవన్ కార్యక్రమం

కుత్బుల్లాపూర్ డిసెంబర్ 18(ప్రజా జ్యోతి )




ఏఐసీసీ పిలుపు మేరకు టీపీసీసీ అధ్యక్షులు శ్రీ మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షతన చేపట్టిన చలో రాజ్ భవన్ కార్యక్రమానికి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ఆధ్వర్యంలో బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి బారి ఎత్తున నాయకుల కార్యకర్తలతో ర్యాలీగా బయలుదేరి మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి నిరసన కార్యక్రమం లో పాల్గొన్నారు .ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ కాంగ్రెస్ నాయకులు, బ్లాక్ అధ్యక్షులు, డివిజన్ అధ్యక్షులు, యువజన కాంగ్రెస్ నాయకులు, మహిళ కాంగ్రెస్ నాయకులు, మైనారిటీ నాయకులు, ఎస్సి మరియు ఎస్టీ సెల్ నాయకులు, న్. స్. యూ. ఐ నాయకులు, ఐ. న్. టీ. యూ. సి నాయకులు బారి ఎత్తున్న పాల్గొన్నారు.